సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక


RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి ఏప్రిల్ సోమవారం 10- ఆదివారం 16 ఏప్రిల్ 2017 సంపుటి : 2 సంచిక 29 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

విశేషాలు 2లో...



పౌరులు- చట్టాలు

విశేషాలు 3లో...



ప్రేమామయులదే ప్రపంచం

విశేషాలు 4లో...




కుండ కొన్నారా!

విశేషాలు 7లో...



సమసమాజం లక్ష్యంగా రిజర్వేషన్లు ...

విశేషాలు 8లో...




కొడుక్కి మంత్రి పదవి సరే..

## కేశినేని ట్రావెల్స్ మూసివేత




**రావా ప్రతినిధి, విజయవాడ:** టీడీపీ ఎంపీ కేశినేని నానికి చెందిన కేశినేని ట్రావెల్స్‌ను మూసివేశారు. గత వారం నుంచి అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్లను నిలిపివేయగా, శుక్రవారం అర్ధరాత్రి నుంచి దేశ వ్యాప్తంగా బస్ సర్వీసులను ఆపివేశారు. సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో పలుచోట్ల ఆందోళనకు దిగారు.ఇటీవల రవాణ శాఖ కార్యాలయం వద్ద కమీషనర్ బాలసుబ్రహ్మణ్యం పట్ల నాని, టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు దౌర్జన్యంగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంలో జోక్యం చేసుకుని నానితో క్షమాపణలు చెప్పించారు. చంద్రబాబు తనతో బలవంతంగా క్షమాపణలు చెప్పించడంతో అసంతృప్తిగా ఉన్న నాని, కేశినేని ట్రావెల్స్‌ను మూసివేయాలని నిర్ణయించారు. ఇకపై కార్గో వ్యాపారం వైపు ద ృష్టిసారించనున్నారు.

## కమల్‌హాసన్‌కు తప్పిన ముప్పు



**చెన్నై:** ప్రముఖ నటుడు, చిత్రనిర్మాత కమల్ హాసన్ భారీ అగ్నిప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు శుక్రవారం రాత్రి ఆయన నివాసంలో అగ్ని ప్రమాదం సంభవించిందని కమల్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. అద ృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదని ట్వీట్ చేశారు. వరుస ట్వీట్లలో కమల్ ఇలా వివరించారు. ఎవరూ గాయపడలేదు.. నేను మూడవ అంతస్తు నుంచి క్రిందికి దూకి బయటపడ్డాను. నేను సురక్షితంగా ఉన్నాను. నా సిబ్బందికి ధన్యవాదాలు. నా ఊపిరితిత్తులు పూర్తిగా పొగతో నిండిపోయాయంటూ శనివారం తెల్లవారుఝామున ట్వీట్? చేశారు. అలాగే ప్రేమను, ఆందోళనను వ్యక్తం చేసిన అభిమాలను ధన్యవాదాలు తెలిపారు. కానీ కమల్ సహా, ఎవరికీ ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఇటీవల కమల్ హాసన్ సోదరుడు చంద్రహాసన్ కన్నుమూశారు. ఈ సంతాపం దినాల్లో కమల్ ఉన్నారు. ప్రస్తుతం మల్టీ బైలింగ్వల్ మూవీ శభాష్ నాయుడు చిత్రం పనులను త్వరలో మొదలు పెట్టేందుకు సన్నద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

## లోకేష్ చింతమనేని భేటీ

**రావాప్రతినిధి, ఏలూరు:** గ్రామ సీమలను స్మార్ట్ విలేజ్‌లుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్‌ను కోరారు. వెలగపూడిలో శుక్రవారం లోకేష్‌కు చింతమనేని పుష్పగుచ్చాలు అందించి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పల్లె సీమలను ప్రగతి సీమలుగా తీర్చిదిద్దడానికి లోకేష్ కష్టపడి పనిచేయాలని కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.7,500 కోట్ల నిధులను ఖర్చు చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం గ్రామ సీమల ప్రగతికి తొలిమెట్టు కాగలదని చింతమనేని చెప్పారు. ఇనార్మేషన్ టెక్నాలజీతోపాటు పల్లె సీమల ప్రగతికి నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పల్లె సీమలు అభివ ృద్ధి బాటలో ముందుకు నడిపే అవకాశం లోకేష్‌కు కలగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## జకీర్ నాయక్‌కు మరో ఎదురు దెబ్బ



**న్యూఢిల్లీ :** ఇస్లామిక్ గురువు జకీర్ నాయక్ ఏర్పాటు చేసిన ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఐఆర్ఎఫ్) ఎడ్యుకేషన్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. విదేశాల నుంచి విరాళాలను స్వీకరించరాదని ఆదేశించింది. విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టం ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రజా ప్రయోజనాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గత నెల 29న జారీ చేసిన ఈ ఆదేశాల్లో తెలిపింది. కుల, మత, సామాజిక, భాష తదితర వర్గాల మధ్య సామరస్యాన్ని కొనసాగించేందుకే ట్రస్ట్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెన్నై, ముంబైలలో ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూళ్ళు నడుస్తున్నాయి.

## మాల్యా విల్లా సచిన్ సొంతం





**ముంబై :** గోవాలోని విజయ్ మాల్యా విలాసవంతమైన నివాసం ఎట్టకేలకు అమ్ముడైంది. లిక్కర్ కింగ్ మాల్యాకు చెందిన విల్లాను నటుడు, వ్యాపారవేత్త సచిన్ జోషీ సొంతం చేసుకున్నారు. చివరిసారి వేలంలో నిర్ణయించిన రిజర్వు ధర రూ.73 కోట్లు, కాగా దీని కన్నా కాస్త ఎక్కువ చెల్లించి ఈ విల్లాను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఆయన జేఎంజే గ్రూప్ కంపెనీల వైస్ చైర్మన్ అని ఆయన వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది. ఫిట్‌నెస్ సెంటర్లు, హెల్త్ స్పాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయనకు వైకింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే సంస్థ కూడా ఉంది. కొన్నిహిందీ సినిమాల్లో ఆయన నటించారు. గోవాలోని కండోలిమ్‌లో ఉన్న ఈ విలాసవంతమైన విల్లా సముద్రానికి అభిముఖంగా ఉంది. విజయ్ మాల్యాకు రుణాలిచ్చిన బ్యాంకులు అనేకసార్లు వేలం నిర్వహించాయి. కానీ సరైన స్పందన కనిపించలేదు. చివరికి చర్చల ద్వారా కొనుగోలుదారును నిర్ణయించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలోని 17 బ్యాంకుల కన్సార్షియం ఈ విల్లాను గత ఏడాది మేలో స్వాధీనం చేసుకుంది. మూడుసార్లు వేలం నిర్వహించినా, ఆ విల్లా అమ్ముడుపోలేదన్న విషయం తెలిసిందే.

# నదీ అభిముఖ అభివృద్ధి

- చాలా ఇళ్లు మరో చోటికి
- కొంత మంది స్థానికులు స్థలాల రేట్లు పెరుగుతాయని అంచనా

## సాధకబాధకాలు



**రా.వా. ప్రతినిధి- అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ భాగస్వామ్యులతో రివర్ ఫ్రంట్ నిర్మాణాలు చేపడతామని తరచూ చెబుతుంటారు. నదీముఖ ద్వారాన్ని పర్యాటకులకు, స్థానికులకు అబ్బురపరిచే విధంగా ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే సంకల్పం స్థానికులు ఉత్సాహపరుస్తున్నా... 25,26,27 వ డివిజన్‌లలో నివసించే నదీతీర ప్రజలకు ఇళ్లు పోతాయనే భయం పట్టుకుంది. నదిప్రక్కన ప్రకాశం బ్యారేజీకి ఎగువన 25,27 వ డివిజన్ మధ్యలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. నది ప్రక్కనే వి.ఎం.సి హెడ్ వాటర్ వర్కుషాపు,హరిత బెర్మ్ పార్కు, సైన్స్ సెంటర్,హిందూ స్మశాన వాటిక, ఏరియాలో కొన్ని వేలమంది నివసిస్తున్నారు. కృష్ణా పుష్కరాలకు అభివృద్ధి చేసిన పున్నమిఘాట్, భవానీ ఘాట్‌లు ప్రజావాసం వెనుకనే ఉన్నాయి. ఈ ఘాట్‌లకు దగ్గరగా ఉండే వందల ఇళ్లను ప్రభుత్వం ఖాళీ చేయించటంలో ప్రజలు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కోర్టు వ్యాజ్యంలలో ఉన్న ఇళ్లను ఇంకా తొలగించవలసి ఉంది. ఎన్నో ఏళ్ల తరబడి స్థానిక పది డివిజన్‌లలో ఉండే ప్రజలు వాడుకునే హిందూ స్మశాన వాటికను వేరేచోటికి తరలించాలని ప్రభుత్వ ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్థానికులు, ప్రజాప్రతినిధులు దీనికి విరుద్ధంగా ఉన్నారు. స్మశానవాటిక ప్రక్కనే నదికి ముందు ఉన్న అపార్టుమెంటు వారిని కూడా ఖాళీచేయమని ఆదేశాలు జారీ చేయనుంది. రూ.30లక్షల నష్టపరిహారాన్ని రూ. 60లక్షలకు పెంచాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వం పర్యాటక శాఖ ద్వారా నదీముఖ ద్వారం అభివృద్ధి చేయటానికి బృహత్తర ప్రణాళికలను సిద్ధం చేస్తోంది . పున్నమిఘాట్,స్వాతి సెంటరు వద్ద 10 బోటింగ్ పాయింట్‌లను అభివృద్ధి చేయటానికి ప్రణాళిక చేస్తున్నదని పర్యాటక శాఖ సీఈఓ హిమాంయి శుక్లా తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి దిగువన పద్మావతి ఘాట్ వద్ద అంతర్జాతీయ రెస్టారెంట్లు,ఫుడ్ కోర్ట్ నెలకొల్పుతామని శుక్లా తెలిపారు. అభివృద్ధి పేరుతో స్థానికుల స్థిరాస్తులను స్వాధీనం చేసుకొని వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఉంటే వచ్చే ఎన్నికలలో ప్రజలు తమకు ఓటు వేయరని స్థానిక టీడీపీ నాయకుడు ఒకరు తెలిపారు. ఆస్తులు కోల్పోయిన వారికి చక్కటి నష్టపరిహారం తప్పనిసరన్నారు. నదీముఖ ద్వారానికి సమీపంలో ప్రజలు, అభివృద్ధి జరిగితే తమ తమ ఇంటి అద్దెలు పెరుగుతాయని, వ్యాపారాలు ఊపందుకుంటున్నాయని ఆశిస్తున్నారు. కృష్ణాపరివాహక వాతావరణంలో కొంత సమయం కుటుంబంతో గడపవచ్చని తెలిపారు. స్వాతిథియేటర్ వద్ద రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ తగ్గినప్పటికీ , భారీ వాహనాల రాక పోకలతో వాయు కాలుష్యం ఎక్కువవుతుందని స్థానికులు తెలుపుతున్నారు.

- మిగతా 2 లో

# గుంటూరు రోడ్లకు మహర్ధశ

## పది రహదారులకు రూ.148 కోట్లు



**రావా ప్రతినిధి, గుంటూరు:** గుంటూరు రోడ్లకు మహర్ధశ పట్టింది. జిల్లాలో పది రహదారులకు సెంట్రల్ రోడ్ ఫండ్స్ కింద నిధులు మంజూరయ్యాయి. వీటిని ఎండీఆర్, ఎస్‌హెచ కార్యక్రమాల కింద చేపడతారు. మొత్తం రూ.148.5 కోట్లు రావడంతో వాటిని జిల్లా రహదారులు, భవనాల శాఖకు విడుదల చేశారు. సాధ్యమైనంత త్వరగా సాంకేతిక అనుమతులు తీసుకొని టెండర్లు నిర్వహించి పనులు చేపట్టాలని ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుమిత్రా దావా ఆదేశాలు జారీ చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎక్సెస్ టెండర్లను అనుమతించ రాదని స్పష్టం చేశారు.

పెనుమూడి నుంచి లంకెవానిదిబ్బ వరకు 30 కిలోమీటర్ల పొడవునా రోడ్డు అభివ ృద్ధికి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. రేపల్లె- అడవులదీవి- కొత్తపాలెం రోడ్డులో సున్నా నుంచి 19.190 కిలోమీటర్ వరకు రూ. 10 కోట్లు విడుదల య్యాయి. బ్రాహ్మణకోడూరు-భట్టిప్రోలు-రేపల్లె రోడ్డులో సున్నా నుంచి 30 కిలోమీటర్ వరకు బలోపేతం చేసేందుకు రూ. 13.50 కోట్లు మంజూరయ్యాయి. గూడవల్లి- నగరం రోడ్డుని సున్నా నుంచి 6/350 కిలోమీటర్ వరకు అభివ ృద్ధి, బేతపూడి- పల్లెకోన రోడ్డులో సున్నా నుంచి ఆరో కిలోమీటర్ వరకు విస్తరణ, అభివ ృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేశారు. మాచవరం నుంచి అల్లూరు రోడ్డులో సున్నా నుంచి 18/4 కిలోమీటర్ వరకు విస్తరణ, అభివ ృద్ధికి రూ.8 కోట్లు వచ్చాయి. పొన్నూరు నుంచి కాకుమాను రోడ్డులో సున్నా నుంచి 18/170 కిలోమీటర్ వరకు రూ. 9 కోట్లు, గుంటూరు- చీరాల రోడ్డులో 15/6 కిలోమీటర్ నుంచి 36 కిలోమీటర్ వరకు విస్తరణ అభివ ృద్ధికి రూ. 23 కోట్లు మంజూరు అయ్యాయి. తెనాలి- మంగళగిరి రోడ్డులో ఒకటి నుంచి 2/4 కిలోమీటర్ వరకు విస్తరణ అభివ ృద్ధి, రిటైనింగ్ వాల్‌కు రూ.23 కోట్లు మంజూరు చేశారు. తెనాలి- మంగళగిరి రోడ్డులో 2/4 నుంచి 3/8 కిలోమీటర్ వరకు విస్తరణ అభివ ృద్ధికి రూ.23 కోట్లు, పిడుగురాళ్ల నుంచి గోవిందాపురం వెళ్లే మార్గంలో సున్నా నుంచి ఐదో కిలోమీటర్ వరకు విస్తరణ అభివ ృద్ధి, జూలకల్లు నుంచి పిడుగురాళ్ల వెళ్లే మార్గంలో సున్నా నుంచి 10/864 కిలోమీటర్ వరకు అభివ ృద్ధికి రూ. 19 కోట్లు మంజూరు చేశారు.

మేజర్ డెవలప్‌మెంట్ రోడ్లు, రాష్ట్ర హైవేలకు ఈ నిధులను వెచ్చిం చబోతోన్నారు. దీంతో ఆయా రోడ్లలో ప్రస్తుతం నెలకొని ఉన్న సమస్యలు చాలావరకు పరిష్కారమవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. రోడ్డు రవాణ మెరుగుపడటం వలన ఆయా ప్రాంతాల్లో అభివ ృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొంటున్నారు. ఈ నిధులు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమయ్యాయని, మిగతావాటికి కూడా మంజూరు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.




సెల్ : 9515791403
9866855147
9908675570

J.B. జ్యూయలరీ వర్క్స్

మీకు నచ్చిన మోడల్స్‌లో



91.6K KDM హాల్‌మార్క్

బంగారు ఆభరణములు ఆర్డరుపై సకాలంలో తయారుచేసి ఇవ్వబడును.

మా వద్ద అన్నిరకములు వెండి వస్తువులు లభించును.

బ్యాంక్ సెంటర్,రాయపూడి,తుళ్ళూరు మం॥,గుంటూరు జిల్లా

# రాజధాని వార్తలు

కలం

## కంచె చేనుని మేసింది...

రాజ్యాంగాన్ని కాపాడవలసిన ప్రభుత్వం దాన్ని కాలరాస్తోంది. సరిదిద్దాల్సిన రాజ్యాంగ పెద్దలు దానిలో భాగమయ్యారు. మొత్తానికి ఈ రాష్ట్రంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని అత్యంత హేయమైన సంస్కృతికి పునాదులు పడ్డాయి. ఇకపై ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే చాలు అధికార, విపక్ష సభ్యులెవరైనా మంత్రి అయ్యే ఛాన్సు ఉందని నిరూపించి, ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేశారు. ఆంధ్రుల ఆత్మాభిమానం కోసం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఈనాడు తలవంచుకునే స్థితికి చేరుకుందని ఆపార్టీ సీనియర్లే ఘోషిస్తున్నారు. స్పష్టమైన మెజారిటీతో గెలిచి అధికారంలో ఉండికూడా, కక్కుర్తిగా విపక్ష సభ్యులను చేర్చుకొని వారి పరువు వారే తీసుకున్నారు. ఈ విషయంలో తోటి తెలగురాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అగత్యం ఏమొచ్చిందో తెలియదు. అయినా ఏదైనా మంచి విషయాలను స్ఫూర్తిగా తీసుకుంటారుగాని, ఇలాంటి అవమానకర, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులను స్వంతంచేసుకోవడం ఆత్మహత్యా సాదృశ్యం. పొరుగురాష్ట్రం ముఖ్యమంత్రితో పోల్చి చూస్తే చంద్రబాబుది మెరుగైన స్థాయి. అంతకు ముందు 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉంది. అదీకాక తెలుగు ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చిన పార్టీ నుంచి వచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి విద్వేషాలను, ప్రాంతీయతను రెచ్చగొట్టి పదవిలోకి వచ్చారు. ఇంతకు ముందులా నేను నిప్పును, అవినీతిని సహించను అనే చంద్రబాబు ఇకపై కూడా అదే వ్యాఖ్యలను అలవాటుగా వల్లెవేస్తారా ?

తండ్రిని అప్రదిష్టపాలు చేయనని ప్రకటించే లోకేష్ చేసిందేమిటి ? తన పదవికోసం సీనియర్ మంత్రులు, కుటుంబసభ్యులపై ఒత్తిడి పెంచి ఎట్టకేలకు మంత్రి పదవి సాధించారు. నిజానికి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు మండలి వ్యవస్థను రద్దు చేశారు. ఇలా మంత్రి కావడం తండ్రిని అప్రదిష్టపాలు చేయడం కాదా ?

ఒక్క లోకేష్‌కే మంత్రి పదవి ఇస్తే విపక్ష, స్వపక్ష సభ్యులు కారాలు, మిర్యాలు నూరతారేమోనని మంత్రివర్గాన్ని విస్తరించారు.అందుకోసం ర్యాంకింగులు అంటగట్టారు. ఐదుగురు మంత్రుల్ని పదవీచ్యుతుల్ని చేశారు. దీంతో అధికారాన్ని అనుభవించిన వారి నుంచి వ్యతిరేకత వస్తుంది. అది మామూలు విషయం. అయితే పార్టీఫిరాయింపుదార్లకు మంత్రి పదవులు కట్టబెట్టడం రాజకీయ దిగజారుడు తనమే.. ఇలా మంత్రిపదవులు ఇవ్వడం తప్పని తండ్రికి చెప్పవద్దా ? ఏది ఏమైతేనేం చంద్రబాబునాయుడు తన గోతిని తానే తీసుకున్నట్లయ్యింది. ఇంతవరకు నేనే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాను.. సింధూ గెలుపుకి నేనే కారణం.. పుల్లెల గోపీచంద్ అకాడమీకి నేనే స్థలం ఇచ్చా.. ఐటీకి నేనే ఆద్యుడ్ని అని చెప్పుకునే ముఖ్యమంత్రి ఇకపై నేనే ప్రతిపక్షం సభ్యుల్ని అధికారపక్షంలోకి లాగేశా...రాజీనామా చేయకుండా కూడా వారిని మంత్రిపదవుల్లోకి తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కుళ్లబొడిశానంటూ నేను చేసిన ఈ పనికి గవర్నర్‌కూడా అడ్డుచెప్పలేదంటూ గొప్పలు చెప్పుకుంటారా ? ఇంత బ్రతుకు బతికి ఇంటెనక చావడం అంటే ఇదేనేమో...ఏదైనా ఒక పనిచేసే ముందు భావితరాల్లో మన గురించి ఏం చెప్పుకుంటారో ఒక్క క్షణం ఆలోచిస్తే ఇంత నీచత్వానికి ఒడిగట్టి ఉండేవారుకాదనుకుంటా.. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా వెంకయ్యానాయుడు ఈ విషయంపై దాటవేత ధోరణి కొనసాగించారు కాని, చేసింది శూన్యం. అదే పార్టీకి చెందిన హరిబాబు రాజకీయల్లో నైతికవిలువలు ఆయా పార్టీలు నిర్ణయించుకోవాలని సెలవిచ్చారు. అంతే మరి రెండు రాష్ట్రాల్లో ఆధిక్యత లేకుండానే ప్రభుత్వం చేపట్టిన (గోవా, మణిపూర్) పార్టీ మరి ...అంతకన్నా ఏం చెబుతుంది ? మరోరాష్ట్రంలో ప్రతిపక్షాలను మట్టికరిపించాం.. తిరుగులేని ఆధిక్యం సాధించాం అని చెప్పుకుంటారు గాని, ఈవీఎంలను టాంపరింగ్ చేశామని చెప్పడంలేదు.. మొత్తానికి కేంద్ర, రాష్ట్ర పాలనల్లో దొందూ దొందే.. ఆవు చేలో మేస్తే..దూడ గట్టున మేయదుగా, జాతీయపార్టీ అనైతికంగా ప్రవర్తిస్తే, దాని ప్రక్కనున్న ప్రాంతీయ పార్టీ కూడా అదే దారిన వెళుతుంది.. కాని విచక్షణాజ్ఞానం ఉంటే ఇలాంటి పరిస్థితులు తలెత్తవు.. సంప్రదాయాలను తుంగలో తొక్కి, నైతిక విలువలకు సమాధది చేసే ఇలాంటి వాళ్లు మనపాలకులుగా ఉంచాలా లేదా అని తేల్చుకోవాల్సిన బాధ్యత ప్రజలది.



## పార్లమెంటరీ ప్రభుత్వం

మన రాజ్యాంగం బ్రిటిష్‌వారి తరహాలో పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వాన్ని ప్రతిపాదిస్తుంది.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మూడు ప్రధాన లక్షణాలు ఉంటాయి. అవేమిటంటే

మనదేశంలో ప్రభుత్వం దిగువసభ అయిన లోక్ సభకు జవాబుదారీ కలిగి ఉంటుంది. లోక్‌సభ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన సభ్యులను కలిగి ఉంటుంది.

చట్టాలు, ఆర్థిక యంత్రణల మీద అంతిమ అధికారం లోక్‌సభదే. మనదేశంలో 18 సం॥లు దాటిన వారందరూ-కొన్ని అనర్హతలు లేని పక్షంలో ఓటర్లుగా నమోదు చేసుకొనవచ్చును. అనర్హతలు-(1) పౌరులు కాకపోవటం, (2) మానసిక అస్థిరత (3) అవినీతి జీవన విధానం క్రిమినల్‌గా శిక్షలు పొందటం వంటివి ప్రముఖమైనది. ఓటర్లు లోక్‌సభ, శాసనసభల ఓటర్లుగా నమోదు కావచ్చు.

మన రాజ్యాంగం పాక్షికంగా మార్పులకు వీలు లేనిదిగా (regid), పాక్షికంగా మార్పులకు వీలుకలదిగా (flexible) తయారు చేయబడిది. కొన్ని అంశాలు సాధారణ మెజారిటీతో సవరించవచ్చు. మరికొన్ని అంశాలు లోక్‌సభలో మెజారిటీతో బాటు రాజ్యసభలో కనీసం సగం మంది మద్దతుపొందాల్సి ఉంటుంది.

నెహ్రూ మాటల్లో చెప్పాలంటే 'మన రాజ్యాంగ పటిష్టంగా,

# పౌరులు-చట్టాలు

## Law-Citizen

కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
హైకోర్టు న్యాయవాది
98495 68901 / 83309 68901
katuruRavindraTrivikram@gmail.com



....శాశ్వతంగా ఉండాలని మనం ఉద్దేశించినా, రాజ్యాంగంలో శాశ్వతత్వానికి తావులేదు సవరణలకు కొంత అవకాశం ఉండాలి. లేకపోతే దేశ ప్రగతికి విఘాతం కలుగుతుంది. మనం మారు చెందుతున్న కాలంలో ఉన్నాం. ఈ రోజు మనం చేస్తున్నది. రేపు చేయలేక పోవచ్చు.

భారతరాజ్యాంగం ధృఢత్వానికి, మృదుత్వానికి మధ్వేమార్గంలో ఉంది.

### ప్రాథమిక హక్కులు :

పౌరుల సంక్షేమానికి సంబంధించి, రాజ్యాంగంలో పొందు పరచిన ప్రాథమిక హక్కులు అత్యంతకీలకమైనవి. వీటి పరిరక్షణకు సుప్రీంకోర్టు, హైకోర్టులు కట్టుబడి ఉన్నాయి. వీటిని రాజ్యాంగన్యాయస్థానాలు (consttitutional courts) అని వ్యవహరిస్తారు. రాజ్యాంగంలోని మూడవభాగంలో వీటిని పొందుపరచారు.

ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం ఏర్పడినప్పుడు బాధితులు రాజ్యాంగన్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినట్లు రుజువుచేస్తే తప్పక న్యాయం లభిస్తుంది. ఇప్పుడు ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకుందాం.

- సమానత్వపుహక్కు (Right to Eqluatity art 14 to 18)
- వాక్‌స్వాతంత్రం, సమావేశ స్వాతంత్రం (Right to Freedom of expression and assembly 19 to 22)
- దోపిడీని, పీడనకు వ్యతిరేకంగా తనను కాపాడుకునే హక్కు ( Right against exploitation art 23 to 24)
- మతస్వేచ్ఛహక్కు (Right to freedom of religion art 25 to 29)
- సాంస్కృతిక, విద్యాహక్కులు (29 and 30 - cultural and educational eights)
- ఆస్తిహక్కు (Art 31) -దీనిని 1978 చట్టసవరణ ద్వారా తొలగించారు.
- న్యాయస్థానాలలో రాజ్యాంగనివారణల హక్కు (Right to constitutional remidies in Law courts Art 32 to 35)

ఇవి రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఇవ్వబడిన ప్రాథమిక హక్కులు.

## నదీ అభిముఖ అభివృద్ధి సాధకబాధకాలు





స్థానికులకు వాటర్ ట్యాంక్ కొరకు రూ.1.74 కోట్లు మంజూరు అయినప్పటికీ ఏ కాంట్రాక్టరు వాటర్ ట్యాంక్ నిర్మించటానికి ముందుకు రాలేదని కార్పోరేషన్ రావు తెలిపారు. ఈ ఏరియా కొండ క్రింద ఉండటమే దీనికి కారణం స్థానిక కౌన్సిలర్ తెలిపారు. స్థానికులకు ఫంక్షన్ హాల్ అవసరమని ఎమ్మెల్యే నిధులు రూ.40 లక్షలు మంజూరు అయ్యాయని త్వరలో టెండరుల్ల పిలుస్తారన్నారు. బ్రాహ్మణ వీధికి అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ అవసరమని, దుర్గా ఫై ఓవర్ నిర్మాణానికి 150 ఇళ్లు ఖాళీ చేయించారని,ఇప్పుడు దేవస్థానం వారు ఇంకా కొన్ని ఇళ్లు ఖాళీ చేయిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు రూ.1.20 కోట్లు డివిజన్‌లో ఖర్చుచేసారన్నారు. తాగునీటి కుళాయిలకు చాలా వరకు మరమ్మతులు జరిపామని, ప్రజలు తాగునీరు వృథా చేయరాదని కార్పొరేటర్ కోరారు.

హిందూ స్మశానవాటికను తరలించే ప్రణాళికలో ప్రభుత్వం ఉందని దీనిని స్థానికులు, నేను వ్యతిరేకిస్తున్నామని 26వ వార్డు కార్పొరేటర్ హరిబాబు తెలిపారు. స్మశానవాటికలో ఎత్తైన చెట్లు పెంచి, ప్రహరీగోడను ఎత్తుగా పెంచటం ద్వారా పర్యాటకులకు ఇది స్మశానమని తెలియదన్నారు. దాదాపు 10 వార్డుల ప్రజలు ఈ శ్మశానాన్ని వాడుతున్నారన్నారు. కార్పొరేషన్ అనుమతి లేకుండా చాలా ఇళ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అనుసంధానమయ్యాయన్నారు. .రూ.1.9 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలకు మెరుగు పరచామని, ఇప్పటి వరకు రూ.5 కోట్లు డివిజన్ వెచ్చించామన్నారు. మరో రెండు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు రూ.75కోట్లు మంజూరయ్యాయన్నారు.

స్థానికుల భూములకు రిజిస్ట్రేషన్‌లు చేయాలని 27వ వార్డు కార్పొరేటర్ హాజీబుల్లా తెలిపారు. దాదాపు 72 ఇళ్ల యజమానులు కోర్టులో వ్యాజ్యం వేశారన్నారు. నదీముఖ అభివృద్ధిలో ఇప్పటికే చాలా ఇళ్లు ఖాళీ చేయించారని, రూ.9 కోట్లు ఈ డివిజన్ అభివృద్ధికి ఖర్చుచేశామన్నారు. నగరం విస్తరణ, రోడ్లనిర్మాణం, ఇళ్ల కూల్చివేత, అనూహ్యంగా పెరిగిన వాహనాలతో వాయు కాలుష్యం ఎక్కువగా ఉందని, ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానికులు వాపోతున్నారు. పున్నమి,భవాని ఘాట్‌ల వద్ద హరితవనంగా పార్కులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అధ్వానంగా పార్కుల నిర్వహణ



**రా.వా. ప్రతినిధి (గుంటూరు) :** రానున్న వేసవి సెలవుల్లో నాలుగు గదుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు ఉండలేక ఏదో కాస్త చల్లగాలికి పార్కుకు వెళదామనుకుంటే నగరంలో ఒక్క పార్కు కూడా సరిలేదని, విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. నగర పారిశుద్ధశాఖ పార్కులను శుభ్రం చేయటంలో నిర్లక్ష్యత వహిస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. గుంటూరు శ్యామలానగర్‌లోని పార్కు చూసేవారికి అధ్వానంగా దర్శనమిస్తుంది. పిల్లలు ఇసుకలో ఆడుకోవటం అక్కడ నడిచే వారికి దీనంగా కనిపిస్తుంది. గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ నీటి రిజర్వాయర్‌ను నిర్మించారు. ఈ పార్కును సీతారామ్ నగర్ సంక్షేమ సొసైటీ నిర్మాణ బాధ్యతలు తీసుకున్నప్పటికీ సరిగ్గా పనులు చేయకపోవటంతో పార్కులో పరిశుభ్రత లోపించిందన్నారు.

### పనులు చేయటంలో జాప్యం

శ్యామలానగర్‌లోని ఈ పార్కు చాలా పాతదని, దీని నిర్వహణకు చాలా ఖర్చు అవుతున్నదని స్థానిక శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మించటంలో జాప్యం జరగటం వల్ల ఈ పార్కుకు వచ్చే స్థానికు సంఖ్య తగ్గిందన్నారు. నగరంలోని కోరిటపాడు, విద్యానగర్‌లోని పార్కుల నిర్వహణ బాగా లేనందువల్ల ప్రజలు వినియోగించుకోవట్లేదని స్థానికులు తెలుపుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా జి.ఎం.సి. 10 వాకింగ్ ట్యాక్‌లను వివిధ కాలనీలలో నిర్మించింది. ఇచ్చట ఒక ఆటస్థలంతోపాటు సీనియర్‌ల కోసం బెంచీలు ఏర్పాటు చేసారు. జి.ఎం.సి. వాకింగ్ ట్యాక్‌లను నిర్మించి స్థానిక సంస్థలకు నిర్వహణ బాధ్యతలను అప్పగించింది.

గుంటూరులోని స్థానిక ఖాళీ ప్రదేశాలను చిన్న చిన్న పార్కులు,వాకింగ్ ట్యాక్‌లుగా అభివృద్ధి పరచటం వల్ల వాటి ఆక్రమణ నుండి కాపాడటం జరిగింది. స్థానిక సంస్థలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించటం వల్ల చాలా సంస్థలు నిర్లక్ష్యత వల్ల పార్కు అధ్వానంగా తయారై స్థానికులకు జబ్బులు పడే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు.

## జెట్ ఎయిర్ వేస్ సమ్మర్ ఆఫర్





**ముంబై :** విమానయాన సంస్థలు సమ్మర్ లో కూల్ ఆఫర్లతో ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఇండిగో దేశీయ రూట్లలో తగ్గింపు విమాన టికెట్లను ఆఫర్ చేయగా మరో ఎయిర్ లైన్స్ జెట్ ఎయిర్‌వేస్ కూడా డిస్కౌంట్ ధరలను ఆఫర్ చేస్తోంది. సమ్మర్ బ్రేక్స్ పేరుతో తక్కువ ధరల్లో విమాన టికెట్లను ప్రకటించింది. దేశీయ రూట్లలో తమ ప్రయాణికులకు సమ్మర్ డిస్కౌంట్ ధరలను ప్రకటించింది. ట్విట్టర్ ద్వారా జెట్ ఎయిర్ వేస్ ఈ ఆఫర్ వివరాలను షేర్ చేసింది. ఎకానమిక్ క్లాస్ టికెట్లలో రూ. 1,294 నుంచి మొదలయ్యే ధరలను అందుబాటలోకి తెచ్చింది.


ఈ ఆఫర్ కింద 20 రోజుల ముందు టికెట్లను బుక్ చేసుకోవాలి. ఏప్రిల్ 7-9 తేదీల మధ్యఈ టికెట్లను బుక్ చేసుకోవాలని జెట్ ఎయిర్‌వేస్ ట్విట్టర్‌ద్వారా తెలిపింది. అలాగే స్పెషల్‌ఆఫర్ లో ఎకానమిక్ క్లాస్ టికెట్లను ప్రీమియం క్లాస్ గా అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఈ ఆఫర్ లో ఎన్ని సీట్లుఅందుబాటులోఉండనున్నదీ స్పష్టం చేయలేదు.

## ఆర్టీసీని లాభాల బాటలోకి తెస్తాం : అచ్చెన్నాయుడు



**రా.వార్తలు,**విజయవాడ: ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకొస్తామని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత సంస్థ జిల్లా కమిటీల ఏర్పాటుపై తొలిసంతకం చేసినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. మరిన్ని సర్వీసులు పెంచుతామన్నారు. త్వరలో మంజునాథ్ కమిటీ నివేదిక వస్తుందని తెలిపారు. బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.

## విశాఖలో చంద్రబాబు రెండు రోజుల పర్యటన



**విశాఖపట్నం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం నగరానికి వెళ్లారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నేపథ్యంలో గత రెండు నెలలు సీఎం విశాఖ రాలేదు. సుదీర్ఘ విరామం తర్వాత నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో దిగిన వెంటనే నేరుగా ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి, నౌకాదళ సేవల నుంచి ఉపసంహరించిన యుద్ధ విమాన స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. గల్లంతైనన ఏఎన్-32 విమాన బాధిత కుటుంబాలకు పరిహార చెక్కులను పంపిణీ చేస్తారు. తర్వాత సీఎం సింహాచలం వెళ్తారు. ఘాట్ రోడ్డు ప్రారంభోత్సవంతో పాటు పలు ఇతర అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఈ కార్యక్రమాల తర్వాత మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో సీఎం తిరుగు ప్రయాణం కానున్నారు.

మళ్లీ 11న రాక

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 11న మళ్లీ విశాఖకు రానున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు సీఎం నగరంలో ఉండనున్నారు. నగరంలో ఉదయం 11 గంటలకు ఏయూ ఆవరణలోని ఎంవీఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగే మహాత్మా పూలే జయంతి కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. రాష్ట్రస్థాయి ఉత్సవాన్ని విశాఖలో నిర్వహిస్తున్నారు. తదుపరి సీఎం అనకాపల్లి వెళ్లనున్నారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. తదుపరి నోవాటెల్ హొటల్లో జరగనున్న బ్రిక్స్‌దేశాల సదస్సులో పాల్గొంటారు. 20దేశాల నుంచి ప్రతినిధులు సదస్సుకు హాజరవుతున్నారు. రాత్రికి బ్రిక్స్‌దేశాల ప్రతినిధులకు సీఎం విందు ఇవ్వనున్నారు. దీని తర్వాత తిరుగుప్రయాణమవుతారు. ఇంకా పలు కార్యక్రమాల్లో కూడా సీఎం పాల్గొనే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో స్వైన్‌ఫ్లూ విజృంభణ

హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల్లో స్వైన్‌ఫ్లూ విజృంభిస్తోంది. నగరంలోని గాంధీ ఆస్పత్రిలో ఇప్పటికే స్వైన్‌ఫ్లూ వ్యధితో 10 మంది చిన్నారులు చికిత్స పొందుతుండగా.. తాజాగా తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో స్వైన్‌ఫ్లూ కలకలం రేగింది. స్వైన్‌ఫ్లూ లక్షణాలతో ఆస్పత్రికి వచ్చిన ఐదుగురిని పరీక్షించిన వైద్యులు అందులో ఒకరికి ఫ్లూ సోకిందని నిర్ధరించారు.ఉత్తరాంధ్రలో కూడా ఈ కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం విశాఖలో 24 కేసులు, శ్రీకాకుళంలో 3 కేసులు, విజయనగరంలో 2 కేసులు నమోదయ్యాయి. కాగా.. గత మూడు నెలల్లో విశాఖలో 30 మందికి స్వైన్‌ఫ్లూ సోకిందని వైద్యులు తెలిపారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్లే వేసవిలో కూడా స్వైన్‌ఫ్లూ వ్యాపిస్తోందని వైద్యులు అంటున్నారు.

కులం పునాదుల మీద దేనినీ సాధించలేం. ఒక జాతిని, నీతిని నిర్మించలేం.
-అంబేద్కర్



# వడదెబ్బకు గురికాకండి

## షుగరు,రక్తపోటు , గుండెజబ్బుల వారు ప్రత్యేక జగ్రత్తలు తీసుకోవాలి



**రాజధానివార్తలు డెస్క్ :** విజయవాడ ఎండలకోసం బ్రిటీషువారు పెట్టిన మరో పేరు బ్లేజ్‌వాడ. అంటే వేసవి మంటలు మండినట్లు మండినట్లు ఉంటుందని దీనికి ఈ పేరు పెట్టారు. వేసవికాలంలో 45 నుండి 50 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రత నమోదు అవుతుంటుంది.

చెట్లను నరికివేయటం, మొక్కలు నాటివాటిని సంరక్షించకపోవటం, హరిత పార్కుల నిర్వహణ లోపం, నివాససముదాయాల్లో వ్యర్థాలు దహనంచేయటం వల్ల పర్యావరణలో మార్పులు సంభవించి ఉష్ణోగ్రతను పెంచాయని పరిశోధకులు తెలుపుతున్నారు. ఎండదెబ్బ తట్టుకోలేక నగరవాసులు మాట్నీసినిమాకో,షాపింగ్ మాల్‌కో వెళ్లటం ఆనవాయితీ అయింది. ప్రకాశం బ్యారేజీ వద్ద నిల్వచేసే 3 టీఎంసీలనీటి వల్ల కొంత చల్లదనం ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు. వేసవిలో డయేరియా, డిసెంట్రీ, అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. అనుకోకుండా పెరిగే ఎండ వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉంది. వడదెబ్బ వల్ల శరీర ఉష్ణోగ్రత 1060 సెంటీగ్రేడ్ వరకు పెరగవచ్చు. శరీరం ఉష్ణోగ్రతను అదుపు చేయటంలో విఫలమైతే మరణం సంభవించవచ్చు. కాబట్టి వడదెబ్బ తగిలిన వారికి 10-15 నిమిషాల్లో చికిత్స చేయించాలని వైద్యులు తెలుపుతున్నారు. విజయవాడలోని ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని సూపరిటెండింగ్ డాక్టర్. జగన్‌మోహన్ తెలిపారు. వడదెబ్బ తగిలినవారికి చికిత్స అందించటానికి అన్ని రకాలు వసతులు ఏర్పాటు చేశామన్నారు. వడదెబ్బ గురైన వారికి శరీర ఉష్ణోగ్రతను తగ్గించటం కోసం

సెలైన్ ఇస్తామని తెలిపారు. షుగరు,అధిక రక్తపోటు, గుండె జబ్బులు ఉన్న వారికి ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉందని జగన్ తెలిపారు.

### షుగరు వ్యాధిగ్రస్తులు

ఘుగరు ఉన్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎండతీవ్రత వల్ల అసాధారణ షుగర్ లెవెల్స్ రావచ్చు. వీరు తరచూ నీరు ఎక్కువగా తాగాలి. తీసుకునే మందులపై కూడా ఎండతీవ్రత ప్రభావం ఉంటుందన్నారు. దీనితో షుగరు వ్యాధి నియంత్రణ అదుపు తప్పుతుందాన్నారు.


(ఎండోక్రైనాలజిస్ట్ గౌతం మెహెర్) డయేరియా, గ్యాస్ట్రో ఎంటిరైటిక్ జబ్బులు షుగరు పెంచుతాయన్నారు. ఇన్సులిన్ తీసుకునే వారిలో ఇన్సులిన్‌ను 4-8 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద భద్రపరచాలి లేదంటే ఇన్సులిక్ పనిచేయదన్నారు. ఎండవేళల్లో పనిచేయకుండా ఉదయాన్నే,లేక సాయంత్రం పనులు పూర్తి చేసుకోవాలని డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు. ఎక్కువసార్లు మంచినీరు తాగటం, ఓ.ఆర్.ఎస్. దగ్గర ఉంచుకుని అవసరం అయినపుడు మంచినీటిలో కలుపుకుని తాగటం, ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవటం వల్ల వడదెబ్బకు గురికాకుండా ఉండవచ్చని వైద్యులు తెలుపుతున్నారు.

# ప్రేమామయులదే ప్రపంచం

**పరిస్థితులు బాగున్నప్పుడు అందరూ బాగా మాట్లాడతారు. కాని కాస్త గతితప్పితే చాలు నిజరూపం బయటకు వస్తుంది. అలాంటిది ఏసుప్రభు సిలువపై తీవ్ర వేదనకు గురవుతున్నా ఈ ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో ఉండే విధంగా ఏడు మాటలు ఉద్బోధించారు. అందులో మొదటిది. వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు. అవును మనం ఏం చేస్తున్నాం... ఎందుకుఏ ఈ లోకంలో జన్మించాం...మనం మన సమాజానికి లేదా దేశానికి ఏం చేస్తున్నాం అనేది తప్పకుండా ఆలోచించుకోవాలి. బతకటం అంటే మనలో ఊపిరి ఉన్నంత వరకు ఉండటం కాదు... మనం చేసే పనులతో మనం చచ్చిపోయిన తర్వాత కూడా బతకడం...యేసుక్రీస్తు 2016 ఏళ్ల కిందట చనిపోయినా ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ఆయన బోధనలు ఉన్నాయంటే అదే కారణం.**

'నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు ఈ వాక్యంలోనే బైబిల్‌లోని సారాంశం అంతా ఉందని క్రైస్తవ తత్వవేత్తలు బోధిస్తారు. నిజమే... ఈ మాట చాలా చిన్నదిగా కనిపించవచ్చు కానీ దీని అర్థం మాత్రం విస్తృతి పరిధిలో ఉంటుంది. నిన్ను నీవు ఎంత ప్రేమించు కుంటావో...అంతే ప్రేమ పొరుగువారిని కూడా అందించాలి. అంటే ఒక సంఘంలో శాంతి, సమాధానాలు ఉండాలంటే ద్వేషం, అసూయలు లేకుండా నీ పొరుగువారిని కూడా నిన్ను నువ్వు ప్రేమించ కున్నంతగా ప్రేమించాలి. నీ పొరుగువారు ఏ రంగులో ఉన్నా ఏ సంఘానికి చెందిన వారైనా, ఏదేశం వారైనా, ఏ నమ్మకానికి చెందిన వారైనా, గొప్పపేద తారతమ్యాలు లేకుండా వారందరినీ అభిమానించాలి. అప్పుడే భూలోకం స్వర్గంగా మారుతుంది.

రెండవది యాజమానిగా లేదా నాయకుడిగా ఉండాలనుకునే వారు ముందుకు దాసుడుగా ఉండాలని బైబిల్ చెబుతోంది. దాసుడు తన యజమానికి సేవ చేస్తూ ఉంటాడు. యజమానికి సేవ చేయించుకోవడం మాత్రమే తెలుసుకాని, దాసుడికి సేవలో ఉండే తృప్తి, కష్టం తెలుసు అందుకే యజమానిగా ఇతరుల కష్టాన్ని గుర్తించాలంటే ముందు దాసుడిగా ఉండాలి. అప్పుడే మనకు పనిని గౌరవించే సంస్కారం అలవడుతుంది. నాయకుడు ప్రజల్లోని దురాచారాలను పోగొట్టాలి. తప్పొప్పులు సరిదిద్దాలి. మెరుగైన జీవన విధానంలోకి ప్రజ్ని నడిపే శక్తియుక్తులు కలిగి ఉండాలి. కులమత, ప్రాంతాలకు అతీతంగా జాతిని ఒక తాటిపై నడిపించాలి. తన ప్రజల కోసం ప్రాణాఉ పెట్టడానికి కూడా వెనుకాడకూడదు. అలాంటి నాయకుడు ఏసుప్రభ... తన వారికోసం ప్రాణం తృణప్రాయంగా వదిలారు, స్వాతంత్ర సమరయోధులు కూడా దేశం కోసం అంతే త్యాగాలు చేశారు. ఆయన రాజులకు, రాజ్యాలకు వత్తాసుగా మాటలు చెప్పలేదు కాని వెలివేయబడిన వారికోసం, బాధితులకోసం, ఆకలిదప్పికలు కల వారికి సంఘంలో స్థానం కోసం ఎంతగానో పరితపించారు. షేరింగ్, కేరింగ్ ( ఇవ్వడం- సంరక్షణ ) ఈ రెండు సమాజంలో చాలా ముఖ్యమని మనకు తెలియడం కోసమే ఐదువేల మందికి రెండు చేపలు, ఐదు రొట్టేలు పంచి మిగిలినవి 12 గంపలకు ఎత్తారు అని బైబిల్ చెబుతుంది. అంటే ఈ ప్రపంచంలో మనకు ఎంత తక్కువైనా ఇతరులను ప్రేమించి మనకున్నదాన్లో పంచితే భూలోకం ఓ మనిషికీ ఏమీ తగ్గదని ఈ కార్యం ద్వారా మనకు తెలుస్తోంది.



దీన్నిబట్టే రష్యాను అతి సంక్లిష్ట పరిస్థితుల్లో పాలించి, ప్రజల్ని కార్యోన్ముఖులను చేసిన జోసఫ్ స్టాలిన్ ప్రపంచంలో మొదటి కమ్యూనిస్టు యేసు అని చెప్పారు. అయితే దురదృష్టవశాత్తూ ప్రపంచం ఈ పరిస్థితుల నుంచి పూర్తిగా వైదొలుగుతోంది. 13 దేశాల ఆర్థిక బడ్జెట్ కేవలం ఐదారుగురు వ్యక్తుల దగ్గర కేంద్రీకరించబడింది. దీంతో ఆయా దేశాలు తీవ్ర ఆర్థిక సమస్యల్లో కొట్టు మిట్టాడుతున్నాయి. ఈ ఏడాది చివరినాటికి సుమారు 32 దేశాలు ద్రవ్యోల్బణంతో చేతులు ఎత్తే పరిస్థితుల్లో ఉందని ఆర్థికవేత్తలు చెబుతుతున్నారు. అంటే జాతి సంపద వ్యక్తుల చేతుల్లో ఇమిడిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతుందని అర్థం చేసుకోవచ్చు.

యేసు ఓ తిరుగుబాటుదారుడిగా సిలువ వేయబడ్డారు. ఎందుకంటే ఆ రోజుల్లో మతాధికాలదే పెత్తనమంతా... వారు ఔనంటే ఔను కాదంటే కాదు. ప్రజలకు, వారి అభిప్రాయాలకు, వారి ఆలోచనలకు ఎక్కడా ప్రాతినిధ్యంలేదు. రాజులతో సహా ప్రజంతా వారి నియమ నిబంధనల కర్కశత్వంలో జీవితం వెళ్లదీసేవారు. వారిని ఎదిరించి పేదలను, ఊరి వెలుపల జీవనం సాగించే వారిని, తప్పుడు మార్గాల్లో పయనించిన వారిని ఏసు సమకూర్చడం మతోన్మాదులకు నచ్చ లేదు. అందుకే వారి మూర్ఖత్వానికి యేసు సిలువ వేయబడ్డారు. మనం మళ్లీ అదే పరిస్థితికి దిగజారుతున్నామేమో ఒకసారి చూసుకోవాలి...దాన్ని కాపాడుకోవాలి.

పరిస్థితులు బాగున్నప్పుడు అందరూ బాగా మాట్లాడతారు. కాని కాస్త గతితప్పితే చాలు నిజరూపం బయటకు వస్తుంది. అలాంటిది ఏసు సిలువపై తీవ్ర వేదనకు గురవుతున్నా ఈ ప్రపంచం శాంతి సౌభాగ్యాలతో ఉండే విధంగా ఏడు మాటలు ఉద్బోధించారు. అందులో మొదటిది. వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు. అవును మనం ఏం చేస్తున్నాం... ఎందుకుఏ ఈ లోకంలో జన్మించాం...మనం మన సమాజానికి లేదా దేశానికి ఏం చేస్తున్నాం అనేది తప్పకుండా ఆలోచించుకోవాలి. బతకటం అంటే మనలో ఊపిరి ఉన్నంత వరకు ఉండటం కాదు... మనం చేసే పనులతో మనం చచ్చిపోయిన తర్వాత కూడా బతకడం...యేసుక్రీస్తు 2016 ఏళ్ల కిందట చనిపోయినా ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ఆయన బోధనలు ఉన్నాయంటే అదే కారణం. అలాగే మహాత్మాగాంధీ, బాబాసాహెబ్, నెల్సన్ మండేలా, మర్టిన్ లూథర్ ఇలా ఎందరో వారి జీవితాలను సుసంపన్నం చేసుకున్నారు. మరి మన సంగతేంటి? మన పయనం ఎటు? మన జీవన విధానం ఏమిటి? ఒక్కసారి ఆలోచించు కొని మనలను మనం ఉత్తమ పౌరుడిగా రూపొందించుకోవడానికి కృషి చేద్దాం...ఈస్టర్ శాంతి సమాధానాలు మీకు కలుగును గాక..

..రోజ్ మేరీ

# దుల్హన్ పథకంలో జమకాని నగదు

**2017 ఏప్రిల్ 6వ తేదీ నాటికి జిల్లాల వారీగా దుల్హన్ పథకం అమలు ఈ విధంగా ఉంది.**

| జిల్లా | ధరఖాస్తులు | మంజూరు | పెండింగ్‌లో ఉన్నవి | జమ చేసిన మొత్తం |
|---|---|---|---|---|
| పశ్చిమ గోదావరి | 635 | 537 | 98 | 2,68,50,000 |
| కృష్ణ | 1550 | 1085 | 465 | 5,42,50,000 |
| అనంతపురం | 2653 | 1606 | 1047 | 8,03,3,00,00 |
| నెల్లూరు | 1803 | 1171 | 632 | 5,85,50,000 |
| విజయనగర్ | 86 | 54 | 32 | 27,00,000 |
| ప్రకాశం | 1189 | 524 | 665 | 2,62,00,000 |
| గుంటూరు | 2650 | 1538 | 1,112 | 7,69,00,000 |
| విశాఖపట్నం | 161 | 104 | 57 | 52,00,000 |
| తూర్పుగోదావరి | 344 | 257 | 87 | 1,28,50,000 |
| కర్నూలు | 5081 | 2929 | 2,152 | 14,64,50,000 |
| కడప | 3139 | 2026 | 1,113 | 10,13,00,000 |
| చిత్తూరు | 1499 | 930 | 569 | 4,65,00,000 |
| శ్రీకాకుళం | 26 | 16 | 10 | 8,00,000 |
| మొత్తం | 20,818 | 12,777 | 8,039 | 63,88,50,000 |



## పెండింగ్‌లో 8,039 దరఖాస్తులు

**రా.వా ప్రతినిధి- విజయవాడ :** ముస్లిం మైనార్టీల ఆడపిల్లల వివాహాలకు నిర్దేశించిన 'దుల్హన్' పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. సరిపడినన్ని నిధులున్నప్పటికీ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల అనేక మంది ముస్లింలు ప్రభుత్వ సాయం కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువునున్న ముస్లింలకు గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 6న తేదీ వరకూ వరకూ 20,816 ధరఖాస్తులు రాగా వాటిలో 12,777 మంజూరు చేసి 8,039 ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు. రాష్ట్రంలో 5,081 ధరఖాస్తులతో కర్నూలుజిల్లా ప్రథమ స్థానంలో నిలవగా, కేవలం 26 ధరఖాస్తులతో శ్రీకాకుళంజిల్లా చివర స్థానంలో ఉంది. ఆన్‌లైన్‌లో చేసుకున్న ధరఖాస్తులను ఆయా జిల్లాలకు చెందిన మైనార్టీ సంక్షేమాధికారులు పరిశీలన జరిపి, అర్హులను గుర్తించాల్సి ఉంటుంది. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతున్నట్లు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు ఆరోపిస్తున్నారు. చాలా చోట్ల వివాహాలు జరిగిపోయిన నెలలు గడుస్తున్నా వధువు ఎంకౌంట్‌లో జమ కావడంలేదంటున్నారు. వివాహ సమయంలో చేదోడువాదోడుగా ఉంటాయనుకున్న ప్రభుత్వ సాయం అందేలోపు వారికి పిల్లలు కూడా పుట్టేస్తారనే ఛలోక్తులు విసురుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ముస్లిం మైనారిటీ వర్గాల్లో ఆడపిల్లల వివాహాల కోసం 2008-09 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సామూహిక వివాహ సమయంలోనే సమకూర్చేది. తర్వాత ఈ మొత్తాన్ని రూ.25 వేలకు పెంచారు. అయితే 2014 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం 'దుల్హన్' పేరిట పథకాన్ని ప్రవేశపెడుతూ జీవో నెంబరు 67ను జారీ చేశారు. ఏడాదికి లక్ష రూపాయలలోపు ఆదాయం కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. వివాహానికి నెల రోజులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వధువు పేరిట బ్యాంకు ఎకౌంట్‌లో రూ.50 వేలు జమ చేస్తున్నారు. అంతా బాగానే ఉన్నప్పటికి ధరఖాస్తులను పరిశీలించడంలో విపరీతమైన ఆలస్యం కావడంతో వివాహాలు జరిగిపోయిన ప్రభుత్వం సాయం కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఈ విషయమై ఇటీవల బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు గొపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మమ్మద్ ముస్తాఫా షేక్చ అమీజద్ భాషా షేక్ బేషరి, వై సాయిప్రసాద్ రెడ్డి, దేశాయి తిప్పారెడ్డి సంబంధిత మంత్రి పల్లె రఘునాధరెడ్డిని వివరణ కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అ పథకం కింద రూ.70.77 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో 2015-16 సంవత్సరానికి రూ.16 కోట్లు, 2016-17 సంవత్సరానికి రూ.54.77 కోట్లను మంజూరు చేసినట్లు వివరించారు. విడుదలైన మొత్తంలో ఈ ఏడాది మార్చి 25వ తేదీ నాటికి రూ.62.03 కోట్లను వధువు పేరిట ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. మిగిలిన ధరఖాస్తులను పరిశీలించి ఈ ఏడాది మే నాటికి అర్హతలు కలిగిన ధరఖాస్తులను పరిశీలించి ఈ ఏడాది మే నాటికి అర్హతలు కలిగిన అభ్యర్థులకు మంజూరు చేస్తామని సభలో హామీ ఇచ్చారు. అయితే పొరుగునున్న తెలంగాణాలో ప్రాంతాలతో సంబంధం లేకుండా రూ.2 లక్షలలోపు ఆదాయం కలిగిన వారికి ఈ పథకాన్ని వర్తింప చేస్తుండగా, మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు పరిమితం చేయడం సరికాదని ఎమ్మెల్యేలు అభ్యంతరం లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం నుంచి ఏవిధమైన స్పందన రాలేదు. అన్ని చోట్లా ఒకే విధంగా రూ.2 లక్షల ఆదాయ పరిమితిని విధించాలని ముస్లిం మైనార్టీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను తక్షణమే పరిశీలించాలని కోరుతున్నారు.

## ఆర్బీఐ గవర్నర్‌కు బంపర్ ఆఫర్..!

భారీగా పెరిగిన జీతం

**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ ఉర్జిత పటేల్, ఇతర డిప్యూటీ గవర్నర్ల వేతనాలు భారీగా పెరిగాయి. గవర్నర్ మూల వేతనం రూ.2.50 లక్షలలకు పెంచగా.. డిప్యూటీ గవర్నర్ల మూల వేతనాన్ని రూ.2.25 లక్షలకు ప్రభుత్వం పెంచింది. పెరిగిన వేతనాలు 2016 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంతకుముందు గవర్నర్ మూల వేతనం రూ.90వేలు మాత్రమే ఉండేది. డిప్యూటీ గవర్నర్ల మూల వేతనం రూ.80వేలు ఉండేది. దాన్ని తాజాగా పెంచారు. ప్రస్తుతం పెంచిన వేతనాలు చూసుకున్నా ఆర్‌బీఐ గవర్నర్, డిప్యూటీ గవర్నర్లకు ఇస్తున్న వేతనం.. ఇతర బ్యాంకు ఉన్నతాధికారులకు వస్తున్న వేతనం కంటే తక్కువ కావడం గమనార్హం. ఆర్‌బీఐ గవర్నర్ల వేతనానికి సంబంధించి దాఖలైన సమాచార హక్కు దరఖాస్తుకు సమాధానంగా ఆర్‌బీఐ ఈ వివరాలను వెల్లడించింది. ఆర్థిక మంత్రిత్వశాఖ సమాచారం మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి 21న ఆర్‌బీఐ గవర్నర్ల వేతనాలను సవరించారు. గవర్నర్‌గా నవంబర్ 30 నాటికి మూల వేతనం, ఇతర అలవెన్సులతో కలిసి పటేల్ రూ.2,09,500 అందుకున్నారు. అయితే, తాజాగా పెరిగిన మూల వేతనంతో కలిసి గవర్నర్‌కు, డిప్యూటీ గవర్నర్లకు అందే స్థూల వేతనం ఎంతనేది మాత్రం తెలియరాలేదు. అంతకుముందు వేతనాన్ని పరిశీలిస్తే.. ఆర్‌బీఐ గవర్నర్ మూల వేతనం రూ.90 వేలు, డీఏ రూ.1,12,500, ఇతర అలవెన్సులు కలుపుకుని మొత్తం రూ.2,09,500 వచ్చేది. ఈ ప్రకారం చూసుకుంటే తాజా పెంపుతో స్థూల వేతనం రూ.3.70లక్షలు ఉండే అవకాశం ఉంది. అంతకుముందు గవర్నర్‌గా పనిచేసిన రఘురామ్‌రాజన్.. ఆయన పదవీ విరమణ చేసే నాటికి రూ.2.09లక్షలను స్థూల వేతనంగా అందుకున్నారు. 2013 సెప్టెంబర్ 5న బాధ్యతలు చేపట్టే నాటికి ఆయన వేతనం రూ.1.69లక్షలుగా ఉండేది. ఆ తర్వాత రెండు సార్లు దాన్ని పెంచారు. ఆర్‌బీఐలో ప్రస్తుతం గవర్నర్ ఉర్జిత్ పటేల్‌తో పాటు, ఆర్.గాంధీ, ఎస్ఎస్ ముంద్రా, ఎన్ఎస్ విశ్వనాథన్, విరాల్ వి. ఆచార్య డిప్యూటీ గవర్నర్లుగా ఉన్నారు.

## ఉప ఎన్నికకు ఏర్పాటు కట్టుదిట్టు

డీఎస్పీ అంకినీడు ప్రసాద్

**గుడివాడ :** ఈనెల 9వ తేదీన జరుగనున్న 19వ వార్డు ఉప ఎన్నికకు భారీ సంఖ్యలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ తెలిపారు. స్థానిక ఆంధ్రా నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.


తొలుత పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలను టూ టౌన్ ఎస్సై చంటిబాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 19వ వార్డు ఉప ఎన్నిక పోలింగ్ రోజు పట్టణ వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం 100 మీటర్ల లోపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవని, ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు తెలిపారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంకు గట్టి భద్రతను ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజలు ముఖ్యంగా రాజకీయ నాయకులు పోలీసు ఆంక్షలకు లోబడి మెలగాలని, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ రోజు 100మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట టూ టౌన్ ఎస్సై శ్రీహరి బాబు పోలీసు కానిస్టేబుల్స్ ఉన్నారు.


# ఎస్పీ, హేమలకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు

## సింగీతం, కోదండరామిరెడ్డిలకు బీఎన్‌రెడ్డి అవార్డు

**రా.వా. ప్రతినిధి-అమరావతి :** ఏపీ ప్రభుత్వం జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రకటించింది. అవార్డుల ఎంపిక కోసం చలనచిత్ర ప్రముఖులతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఆ కమిటీ సభ్యులైన నందమేరి బాలకృష్ణ, మురళీమోహన్ కలిసి అవార్డులను ప్రకటించారు. 2012కు ఎన్టీఆర్ జాతీయ చలనచిత్ర అవార్డు : ఎస్పీ బాలసుబ్రమణ్యానికి దక్కగా 2013కు గాను హేమమాలికి దక్కింది. 2012 బీఎన్‌రెడ్డి జాతీయ చలనచిత్ర అవార్డు సంగీతం శ్రీనివాసరావుకు తక్కగా 2013కు గాను కోదండరామిరెడ్డి అవార్డు గెలుచుకున్నారు. 20132 నాగిరెడ్డి - చక్రపాణి జాతీయ చలన నిత్ర అవార్డు దగ్గుబాటి సురేష్‌ను వరించగా, 2013కు గాను దిల్‌రాజు సొంతం చేసుకున్నారు. 2012 రఘుపతి వెంకయ్య చలనచిత్ర అవార్డును కోడిరామకృష్ణ గెలుచుకోగా, 2013కు వణిశ్రీకి లభించింది. ఎన్టీఆర్ జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీతలకు రూ.5లక్షల పారితోషం, మిగిలిన అవార్డు గ్రహీతలకు రూ.లక్షల పారితోషం అందజేస్తారు. అవార్డు గ్రహీతలందరికీ నగదుతో పాటు ప్రత్యేక జ్ఞాపికను, ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు.









## కేజ్రీవాల్ ఊరింతలు...!

**న్యూఢిల్లీ :** త్వరలో జరగనున్న ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో అద్దెకు ఉండే మధ్యతరగతి జీవులపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లు కురిపించారు. ఇప్పటివరకు అమలుచేస్తున్న విద్యుత్ సబ్సిడీ పథకాన్ని ఇకనుంచి ఇళ్ల కిరాయిదారులకు కూడా అమలుచేయనున్నట్టు ఆయన ప్రకటించారు. అత్యంత కీలకమైన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో పాగా వేసి మరోసారి సత్తా చాటాలని కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఢిల్లీలోని సౌత్. నార్త్, ఈస్ట్ మున్సిపల్ కార్పొరేషన్లు బీజేపీ చేతిలో ఉన్నాయి. ఈ మూడింటిలోనూ అధికారి కైవసం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆప్.. ప్రధానంగా తన ఓటుబ్యాంకు అయిన మధ్యతరగతి ప్రజలపై దృష్టి కేంద్రీకరించింది. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో నివాస గృహాల ఆస్తి పన్ను చెల్లింపును రద్దు చేసిన సీఎం కేజ్రీవాల్.. ఇకనుంచి ఢిల్లీలో ఉండే కిరాయిదారులకు కూడా విద్యుత్ సబ్సీడీ పథకాన్ని అమలుచేయబోతున్నట్టు ట్విట్టర్‌లో తెలిపారు.




# మిర్చి ధరలు పతనం

* కోల్డ్ స్టోరేజీలు కళకళ
* పెట్టుబడులపై రైతుల్లో ఆందోళన



**నందిగామ :** ఈ ఏడాది మిర్చి ధరలు దారుణంగా పతనమవ్వడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. భవిష్యత్తులోనైనా మిర్చి ధరలు పెరుగుతాయనే ఆశతో... వాటిని కోల్డ్ స్టోరేజీ (శీతల గిడ్డంగు)ల్లో నిల్వ చేసేందుకు రైతులు బారులు తీరుతున్నారు. దీంతో నందిగామ పరిసర ప్రాంతాల్లో 50 శాతానికిపైగా శీతల గిడ్డంగులు మిర్చితో నిండిపోయాయి. రెండేళ్ల నుంచి మూతపడ్డ స్టోరేజీలు ఈ ఏడాది పున:ప్రారంభమయ్యాయి. గత ఏడాదితో పోల్చితే సగం ధర తగ్గడంతో మిర్చి రైతులు నష్టపోతున్నారు. గత ఏడాది క్వింటా రూ.13 వేలు వరకూ ఉండగా, ఈ సారి లావు రకాలు రూ.5 వేలలోపు, తేజ, సన్నరకాలు క్వింటా రూ.7 వేల వరకూ కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది ధర ఎక్కువగా ఉండటంతో ఈ సారి రైతులు మిర్చి సాగు ఎక్కువగా చేశారు. కృష్ణాజిల్లాలో 30 శాతం సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో 35 వేల ఎకరాల సాగుతో పాటు దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. దిగుబడులు అధికం కావడంతో..... దీని ప్రభావం ధరపై పడింది. ఫలితంగా ఒక్కసారిగా మిర్చి తగ్గటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి కాయలు క్వింటా కోసేందుకు కోత కూలీలకు రూ.2 .వేలు, తాలుకాయలు ఏరినందుకు, బస్తాల్లో తొక్కినందుకు కలిపి మరో రూ.1000లు ఖర్చవుతుంది. దీంతో లావు రకాలు విక్రయిస్తే ఖర్చులు పోను రైతుకి క్వింటాకు రూ.2 వేలు చేతికి రావడం గగనంగా మారింది. తేజరకాలకు మరో రూ.1500లు ఎక్కువగా వస్తున్నాయి. ఎకరానికి రూ.1.30 లక్షల వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా కోత కూలీ ఖర్చులు పోనూ రైతుకు కేవలం రూ.50 వేలు నుంచి 60 వేలు వరకే మిగులుతుంది. మరో రూ.60వేల వరకూ రైతు నష్టపోతున్నాడు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న ధరకు మిర్చిని విక్రయించలేక రైతులు శీతల గిడ్డంగులకు తరలిస్తున్నారు.నందిగామ,జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలో 14 శీతల గిడ్డంగులు ఉన్నాయి. గత ఏడాది వరకు ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు కల్లాల్లోనే విక్రయించేశారు. దీంతో శీతల గిడ్డంగుల వైపు వెళ్లలేదు. సగానికి పైగా స్టోరేజీలు మూతపడ్డాయి. ఈ రెండేళ్ల నుంచి అదే తరహాగా ఉన్నాయి. ఈ సారి ధర తగ్గడంతో రైతులు మళ్లీ నిల్వ చేస్తున్నారు. డిమాండ్ ఉండటంతో మళ్లీ అన్ని స్టోరేజీలను తెరిచారు. వీటిల్లో రైతులు నిల్వచేసి, వాటి హామీపై బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని అప్పులు తీరుస్తున్నారు. మళ్లీ ధర పెరిగితే పంట విక్రయించవచ్చనే ఆశతో రైతులున్నారు. రెండు, మూడు స్టోరేజీల్లో 90 శాతం నిల్వలు చేరే అవకాశముంది. మిర్చికి తగిన గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# ఇంట్లోనే జ్యూస్‌లు !

ఎండలు మండుతున్నాయి. ఇక అందరూ చల్లని పానీయాల కోసం ఎగబడతారు. ఈ సమయంలో ఎక్కువమంది తీసుకునేవి కూల్‌డ్రింక్సే. మీరూ ఇలానే చేస్తున్నారా? అయితే మీకు అరోగ్య స్పృహ లేనట్లే. ఇవి వేసవి తాపాన్ని ఏ మాత్రం తీర్చవు. అప్పటికప్పుడు నోటికి చల్లగా అనిపిస్తాయి కానీ నిజానికి వాటివల్ల దాహం ఏ మాత్రం తీరదు. పైగా అనారోగ్యం కూడా. మీ దాహం తీర్చుకునేందుకు కూల్‌డ్రింకులు కాదు పండ్ల జ్యూస్‌లు తీసుకొండి. అవి కూడా బయట దొరికేవి కాదు, ఇంట్లోనే తయారుచేసుకుని తాగండి. కొన్ని రకాల పండ్ల కాంబినేషన్లు మన దాహాన్ని తీర్చడమే కాదు. ఆరోగ్యన్నీ కలిగిస్తాయి. అలాంటి మూడు రకాల వెరైటీ జూయస్‌ల గురించి తెలుసుకుందాం.

## పుచ్చ - మామిడి జ్యూస్ :



**కావలసిన పదార్థాలు**

1. పుచ్చకాయ ముక్కలు రెండు గ్లాసులు. 2. మామిడి తురుము అర గ్లాస్. 3. నిమ్మరసం రెండు చెంచాలు. 4. కొద్దిగా మిరియాల పొడి, ఉప్పు.

**తయారీ విధానం**

తొలిత పుచ్చకాయ ముక్కలను మిక్సీలో వేసి జావలాగా చేసుకోవాలి. ఇందులో నిమ్మరసం, మామిడి తురుము, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. అంతే పుచ్చ - మామిడి జ్యూస్ రెడీ. ఇది దాహాన్ని తీరుస్తుంది. వెంటనే శక్తిని ఇస్తుంది.

## గులాబీ జ్యూస్ :



**కావలసిన పదార్థాలు**

1. గులాబీ రేకులు ఒక గ్లాసు. 2.నిమ్మరసం రెండు చెంచాలు. 3. తేనేమూడు చెంచాలు.

**తయారీ విధానం**

గులాబీ రేకులు ఇక పాత్రలో వేసి సరిపోయేంత నీళ్ళు పోసి ఉడికించాలి. ఉడికిన తరువాత దింపి అందులో నిమ్మరసం, తేనె వేసి కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. అంతే గులాబీ జ్యూస్ రెడీ. ఇది నీరసాన్ని తగ్గిస్తుంది.

## తాటిముంజెల జ్యూస్ :



**కావలసిన పదార్థాలు**


1. తాటి మంజెలు పది. 2. రుచికి తగ్గ చక్కెర. 3. యాలకుల పొడి ఒక చిన్న చెంచా

**తయారీ విధానం**

తాటి ముంజెల పై ఉన్న తెల్ల తొక్కు తీసి చిన్నచిన్న ముక్కలు చేసి మిక్సీలో వేయాలి. దానిలో చక్కెర వేసి నురుగు వచ్చేవరకూ మిక్సీలో రుబ్బాలి. తరువాత ఇందులో యాలకుల పొడి వేసి బాగా తిప్పాలి. అంతే తాటి ముంజెల జ్యూస్ రెడీ. ఇది శరీరానికి నీటిని బాగా అందిస్తుంది. వేడిని తగ్గిస్తుంది.

ఆరోగ్యం


# కుండ కొన్నారా!



**ఇరవై, పాతికేళ్ళ పూర్వం ఎవరి ఇంట్లో చూసినా మట్టి కుండ ఉండేది. మరీ ముఖ్యంగా వేసవి వచ్చిందంటే చాలు కొత్త కుండలకు చాలా గిరాకీ ఉండేది. ఫ్రిజ్‌ల వాడకం పెరిగిన తర్వాత కుండలు దాదాపుగా కనుమరుగయ్యాయి. కుండలు ఎవరూ కొనడం లేదు. వాడడం లేదూ ! మీరూ ఆ జాబితాలోనే ఉన్నారా? అయితే అనారోగ్యాన్ని కోరి తెచ్చుకున్నట్టే. అవును ఫ్రిజ్ నీళ్ళు వాడకం ఆరోగ్యాన్ని చెడగొడుతుంది. కుండ నీళ‌ ్ళ ఆరోగ్యాన్ని కాపోడతాయి. సహజసిద్ధమైన మట్టితో చేసిన కుండల వాడకం వల్ల వచ్చే లాభాలు చెప్పుకోవాలేగానీ చాలానే ఉన్నాయి. అందుకే పూర్వకాలం మనవాళ్ళు ఎక్కువగా కుండలనే వాడేవారు. ముఖ్యంగా వేసవిలో కుండనీళ్ళు అమృతాన్ని తలపిస్తాయి.**

వేసవి ఎండల తాపాన్ని, దాహాన్ని తీర్చే శక్తి కుండనీళ్ళకు ఉంది. స్టీల్ , గ్లాస్, ప్లాస్టిక్ పాత్రలేవీ కుండకు సరిపోలవు. అత్యుత్తమమైన , ఆరోగ్యకరమైన నీళ్ళుఅంటే కుండ నీళ్ళే. కుండ నీళ్ళు ప్రయోజనాల గురించి మన పెద్దవాళ్ళు ఎవరిని అడిగినా చెబుతారు.

కుండ నీళ్ళు కేవలం చల్లదనం తాగడం కాదు ఇది మనకు ఎన్నో అనారోగ్యాలనూ దూరం చేస్తుంది. కుండ నీళ్ళకు ఉన్న రుచొ కూడా మరే ఇతర పాత్రల్లోని నీటికి రాదు. వాతావరణాన్ని బట్టి కుండ నీటి చల్లదనమూ ఉంటుంది. వాతావరణంలో ఉన్న వేడి, ఆవిరి ద్వారా కుండ నీళ్ళు సహజసిద్ధంగా చల్లబడతాయి. అందువల్ల దీనివల్ల మనకు ప్రయోజనమే కానీ ప్రమాదం లేదు. ఆదే ఫ్రిజ్ నీళ్ళు తాగితే కృత్రిమమైన, విద్యుత్ కారణంగా జరిగే ఈ చల్లదనం వల్ల వచ్చే అనారోగ్యాలు చాలానే ఉన్నాయి. కుండ నీటి వల్ల వచ్చే ప్రయోజనాలు ఇవీ....



- ఇది ఎసిడిటీని దూరం చేస్తుంది. గ్యాస్ నొప్పి రాకుండా చేస్తుంది.
- శరీరంలో పీహెచ్ సమతుల్యతను కాపాడుతుంది.
- ఎసిడిటీకి కారణమయ్యే మాంసం. పాలు లాంటి వాటితో పదార్థాలను మట్టి పాత్రల్లో ఎసిడిటీ దరిచేరదు.
- కుండ నీళ్ళు శరీరంలో జీవక్రియలు సజావుగా జరిగేలా చేస్తాయి.
- ప్లాస్టిక్ పాత్రల్లోని నీళ్ళల్లో ఉండే బీపీఏ లాంటి హానికారక పదార్థాలు కుండనీళ్ళల్లో ఉండవు.
- శరీరానికి కావలసిన టెస్టోస్టెరాన్‌ను కుండ నీళ్ళు అందిస్తాయి.
- కుండ నీళ్ళకు సహజసిద్ధమైన రుచి ఉంటుంది.
- ఫ్రిజ్ నీళ్ళు మాదిరిగా గొంతు నొప్పి లాంటి సమస్యలు రావు.
- దగ్గు, జలుబుతో బాధపడేవారికి మందులా పనిచేస్తుంది
- అన్నింటికంటే ముఖ్యమైన విషయం పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా కుండనీళ్ళు మారతాయి. ఇది వడదెబ్బ తగలకుండా చూస్తుంది. ఇవన్నీ తెలుసుకున్నారుగా. ఇక మీరూ కుండ కొనండి . కుండ నీళ్ళే తాగండి. మండే ఎండల్లోనూ మంచి ఆరోగ్యంగా ఉండండడడి.

## జాతీయ సాహస బాలల అవార్డుకు టింకీ

**కేంద్రపార (ఒడిషా) :** అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించి తన స్నేహితురాలి ప్రాణా లను కాపాడిన ఆరేళ్ల టింకీ దలాయి పేరును జాతీయ సాహస బాల అవార్డు ప్రధానం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అధికారులు సిఫారుసు చేశారు. అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఆరు నుంచి 18సంవత్సరాల మధ్య వయసు బాలలకు ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఒడిషాలోని కేంద్రపార జిల్లా బంక్వాలా గ్రామంలో జరిగిన యదార్ధ సాహస ఘట్టం ఇందుకు నేపథ్యంగా ఉంది. టింకీ దలాయి, జసంతి దలాయిలు ఇద్దరూ మంచి స్నేహితులు, ఇద్దూరు కలిసి గ్రిమం చివరలోని చెరువులో స్నానానికి వెళ్లారు. స్నానం చేసే సమయంలో చెరువుతో దాగున్న మొసలి అకస్మాత్తుగా బసంతి చేతిని నోట పట్టింది. దీంతో బసంతి భయంతో కేకలు పెట్టింది. అయితే, పక్కనే ఉన్న టింకీ ఏమాత్రం భయపడకుండా చేతి కందిన ఒక కర్రతో మొసలి తల మీద శకికొద్దీ కొట్టింది. వెంటనే మొసలి బసంతిని వదిలేసింది. అదే సమయంలో ఇద్దరూ బాలలూ భయంతో కేకలు పెట్టడాన్ని సమీపంలోని గ్రామస్థుల చెవిని సోకింది. వారంతా హుటాహుటిన చెరువు దగ్గరకు చేరుకుని బాలని దర్గరినీ సురక్షితంగా తరలించారు.

## గిలకలదిండిలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు.



**రా.వా.ప్రతినిధి;మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంధర్బంగా అరోగ్య కేంద్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కృష్ణా జిల్లాలో 35 కేంద్రాలను ప్రారంభించారు. అందులో మచిలీపట్నంలో గిలకలదిండి, శారదానగర్, వర్రేగూడెం ఈ 3 ఏరియాలలో ఈ ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. గిలకలదిండిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాన్ని మచిలీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ప్రారంభించారు. ఈ ఆరోగ్య కేంద్రాలను సుదూర ప్రాంతములలో ఏర్పాటు చేయడం వలన సూదూర ప్రాంతములలో నివసించు ప్రజలకు ఎటువంటి అనారోగ్య కారణములు వచ్చిన వెంటనే ఆరోగ్య కేంద్రాల ద్వారా తక్షణ వైద్య సదుపాయం అందుతుందని ఈ సంధర్బంగా చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్‌తో పాటు బందరు మండల యమ్ఆర్ఓ నారదముణి, అడిషనల్ డి.యమ్.హెచ్.ఓ డా.లక్ష్మీ బాలా, డిఐఓ. డా.పి.జె.అమృతం, డా.నాగేశ్వరరావు, డా.బి.మహేశ్వరరావు, 18వ వార్డు కాంగ్రేస్ నాయకులు వాటపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు విస్తరణ పనులను పర్యవేక్షించిన చైర్మన్.



**రా.వా.ప్రతినిధి;మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు:** పురపాలక సంఘం పరిధిలోని కోనేరు సెంటర్ నుండి పోర్టు రోడ్డులోని గంగానమ్మ తల్లి గుడి వరకు జరుగుచున్న పోర్టు రోడ్డు విస్తీరణ పనులను మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ యం.జస్వంతరావు, మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల కలిసి పరిశీలించారు. మచిలీపట్నం పట్టణాభివృద్దికి స్దానికులు స్వచ్ఛందంగా వారి స్దలములను రోడ్డు వెడల్పుకు యిచ్చి పట్టణాభివృద్దికి సహకరిస్తున్నందున మున్సిపల్ చైర్మన్ సంతోషమును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు టి.డి.పి నాయకులు శ్రీ మురాల ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## ఆస్తిపన్నుపై 5శాతం రిబేటు ఇచ్చిన ప్రభుత్వం.

**రా.వా.ప్రతినిధి;మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు:** 2017-2018సంవత్సరమునకు చెల్లించవలసిన ఆస్తిపన్ను 2 అర్ధ సంవత్సరములు ఒకేసారి అనగా ఈ నెల 30వ తారీఖులోగా చెల్లించిన వారికి ప్రభుత్వం వారు 5శాతం ఆస్తిపన్నుపై రిబేటు ఇచ్చియున్నందున పట్టణంలోని ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశంను సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరడమైంది. మీ యొక్క తలుపు నెంబరు మరియు అసెన్‌మెంట్ నెంబరు తెలియజేసి మచిలీపట్నం పురపాలక సంఘంలోని రెవేన్యూ సెక్షన్ కలెక్షన్ కౌంటర్‌లో గాని, ఈ సేవా కేంద్రాలలోగాని, ఆన్‌లైన్ (పురసేవా యాప్) ద్వారా గాని అస్తిపన్నులు చెల్లించవలసిందిగా కోరడమైంది. శెలవు దినములలో కూడా మచిలీపట్నం పురపాలక సంఘ కార్యలయంలో ఆస్తిపన్నులు, నీటిపన్నులు మరియు ఖాళీ స్దలం పన్నులు కట్టించుకోబడతాయని తెలియజేయడమైంది.

### 'స్వర్ణభారతి' భవనాల నిర్మాణంపై ముఖ్యమంత్రి

# సమగ్ర విచారణ జరిపించాలి

- ఆరోపణలపై ట్రస్ట్ నుండి సరైన జవాబు లేదు
- క్విడ్‌ప్రొకోలోనే భవనాల నిర్మాణం జరిగింది
- స్పందించకుంటే అన్ని వివరాలతో ప్రధానికి లేఖ
- సీఎంకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి
- సీఎంకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బహిరంగలేఖ



**రా.వా. ప్రతినిధి-విజయవాడ :** కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం సమగ్ర ఆత్కూరులో స్వర్ణభారతి ట్రస్టు భవనాల నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రాయకృష్ణ డిమాండు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. ఈ విషయమై చంద్రబాబు వెంటనే స్పందించాలని లేనిపక్షంలో అన్ని ఆధారాలతో ప్రధాని నరేంద్ర మోడీని లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. దాసరిభవన్‌లో విజయవాడ సమీంలోని ఆత్కూరు గ్రామంలో కేంద్ర మంత్రి వెంకయ్యానాయుడుకి చెందిన స్వర్ణభారతి ట్రస్ట్‌ను ఏడకరాల స్థలంలో ఏర్పాటు చేశారన్నారు. అందులో ఆరు ఎకరాల భూములను టెలికం కుంభకోణంలో నిందితుడి ట్రస్టుపేరుతో కొనుగోలు చేయడం, మరో ఎకరం ప్రభుత్వ శిఖం భూమిని కలిపేసుకోవడంపై తాము చేసిన ఆరోపణలు ట్రస్టు నిర్వాహకులు ఇచ్చిన వివరణలో స్పష్టత లేదన్నారు. తాము భూములను ఎవరి వద్ద కొన్నదీ తెలిపారే కానీ, ఆరోపణలకు జవాబివ్వలేదన్నారు. కేంద్రంలో పలుకుబడిని ఉపయోగించి క్విడ్‌ప్రోకో కింద భవనాలను నిర్మించారన్నారు. ఈ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారు.. భూములను కొనుగోలుచేసిన వారెవరు.. ఎంత చెల్లించారు.. వంటి విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రదర్యాప్తు జరిపించి బహిర్గతం చేయాలని ఆయన డిమాండు చేశారు. మూడేళ్లుగా ఇద్దరు నాయుళ్లు ఒకరినొకరు పొగుడుకొంటూ రాష్ట్రాన్ని నిలువునా ముంచేశారని ఆయన విమర్శించారు ఇటువంటి అక్రమాలకు పాల్పడడం వల్లే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం గట్టిగా మాటాల్లడలేక పోతున్నారనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. టెలిస్కామ్‌లో నిందితుడు, సీబీఐ విచారణను ఎదుర్కొంటున్న వ్యక్తి ఈ ట్రస్టు ఏర్పాటుకు కోట్లాది రూపాయల ఆర్థిక సహాయాన్ని చేయడంలో ఆంత్యవసరమేమిటి ఆయన ప్రశ్నించారు. ఒక బాధ్యతాయుత స్థానంలో ఉన్న కేంద్రమంత్రి తన కుటుంబ సభ్యులు నడిపే ట్రస్టు కోసం స్కాములు, కుంభకోణాల్లో కూరుకుపోయిన వ్యక్తుల సహాయ సహకారాలను పొందడం అవినీతిని ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి అక్రమాలను అరికట్టాల్సిన మీరు కూడా ట్రస్టు ప్రారంభం పాల్గొనడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వం శిఖం భూముల్లో ట్రస్టు భవనాలను నిర్మించడం వాస్తవమా, కాదా? నిరూపించాలని రామకృష్ణ డిమాండు చేశారు.

**లారీల సమ్మెపై స్పందించాలి**

న్యాయమైన కోర్కెల సాధన లారీ యజమానులు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న సమ్మె వలన రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమై నిత్యావసర వస్తుధల ధరలు పెరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నెల 8వ తేదీన దేశవ్యాప్తం సమ్మెకు పిలిపునిచ్చిన నేపథ్యంలో ఆయిల్ ట్యాంకర్లకు కూడా నిలిపివేస్తామని నిర్వాహకులు చెబుతున్నారని, దీంతో రవాణా వ్యవస్థ మరింత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

ఒక వేళ వారి కోర్కెల అసంబద్ధంగా ఉన్నట్లయితే సంఘం నాయకులతో చర్చలు జరపాలన్నారు. సమ్మె పట్ల ఉదాసీనంగా వ్యహరించడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులు మొదలుకొని అన్ని వర్గాలూ ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణ తెలిపారు.

# శ్రామిక శక్తికి ప్రతీక వ్యవసాయం



**రా.వా.ప్రతినిధి, అమరావతి :** అన్నదాతా సుఖీభవ... అనాదిగా వినవస్తున్న నానుడి. ప్రథమిక నాగరికతా విలువల్లో ఆహార భద్రతలో రైతు భూమిక అమూల్యం. భారతీయ జనావళిక, ఆర్థిక వ్యవస్థక వ్యవసాయరంగం గుండెకాయాలాంటిదని చెప్పాలి. దీన్ని గుర్తించిన ప్రభుతవం దేశంలో రెండవ హరిత విప్లవాన్ని పురోగమింపజేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఉపాధి కల్పనలో మొత్తం దేశీయ శ్రామిక శక్తిలో వ్యవసాయరంగం 48.9శాతం వాటాను ఆక్రమించింది. దేశ జనాభాలో 58 శాతానికిపైగా జనాభాకు ప్రధాన జీవనవనరు. 2015-'16 సంవత్సరంలో ఆర్థిక అధ్యయనం ప్రకారం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయరంగం వాటా 17.4శాతంగా ఉంది. కాగా, ఒక వంక మానవాళికి ప్రాథమిక అవసరాలను తీర్చడంలోనూ వేగంగా పురోగమించే పారిశ్రామిక రంగానికి ముడి సరుకును అందజేయడంలోనూ వ్యవసాయ రంగం గణనీయ పాత్ర వహిస్తోంది. గ్రామీణ యువతకు తయారీ రంగంలో పోటీనడి పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్న రంగం ఏదన్నా ఉందంటే అది వ్యవసాయరంగమే. లక్షలాది మందికి జీవనాధారంగానూ, స్వయం ఉపాధి వనరుగానూ నిలుస్తోంది.

రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూలు ప్రకారం వ్యవసాయరంగం రాష్ట్ర పరిధిలో ఉంది. ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యతల్లో గ్రామీణాభివృద్ధి ఒకటిగా ఉంది. సమాఖ్య పోటీతత్వానికి క్షేత్రస్థాయి నుండి వ్యవసాయరంగం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కేంద్రం దగ్గర సుమారు 361,.63 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార నిల్వలున్నాయి. 2016-17లో భారత ఆర్థిక వ్యవస్థ 7.1 శాతం జీడీపిని నమోదు చేస్తుందనే అంచనా ఉంది. 2016 నవంబరు-డిసెంబరు మధ్య కాలంలో బీజేపీ ప్రభుత్వం అమలు జరిపిన పెద్ద నోట్ల రద్దు అటు వ్యవసాయరంగం మీదా, ఇటు ఆర్థిక వ్యవస్థ మీదా ప్రతికూల ప్రభావాన్నే చూపింది. ఈ రెండు వ్యవస్థల్లోనూ వృద్ధి రేటు నిదానిం చిందని చెప్పాలి వ్యవసాయరంగం వృద్ధిరేటు 4.1శాతం గానూ, దాని అనుబంధ రంగాల వృద్ధిరేటు 5.1శాతం గానూ ఉంటాయనేది కేంద్ర రంగాల కాల కార్యాలయం (సీఎస్ఓ) అంచనా. ఎరువుల, పంటల రాయితీల్లో హేతుబద్ధీకరణ సాధించాల్సిన అవనసం ఉంది.

**వ్యవసాయోత్పత్తి ధర విధానం :**

వ్యవసాయరంగంలో పంటలకు ధరలను నిర్ణయించే ప్రభుత్వ విధానం రైతులు పెట్టుబడులు సాధించడానికి దోహదకారిగా నిలవాలి. వినియోగదారుల ఆసక్తి/ప్రయోజనాన్ని పరిరక్షించాలి. సరసమైన ధరలకు సరఫరాలు జరిగే పరిస్థితి ఉండాలి. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) రూపంలో తృణధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సాహకాలను అందించాలి. రైతు సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం విధానాల రూపకల్పన జరగాలి. వాతావరణ మార్పులను తట్టుకుంటూ అధిక దిగుబడులు సాధించడానికిగాను రాష్ట్ర, కేంద్రపాలితప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం సమాయసహకారాలు అందించాలి. వ్యవసాయ రంగం సహా పశు సంవర్ధకశాఖ, తాగునీటి వనరులు, కోస్తా ప్రాంతాలు, జీవవైవిధ్యం, పర్యావరణ సేవల వంటి 18 ప్రాజెక్టుల అమలుకుగాను రూ.182.3కోట్లును కేంద్రం కేటాయించింది. ప్రయోజనాలు, సంస్థలు, సైద్ధాంతిక ఆలోచనలు అనే మూడు కారణాల వలస భారతదేశంలో ఎక్టిట్ సమస్య ఉత్పన్నమవుతోంది. దీన్ని అధికమించడానికి అందుబాటులోకి వచ్చిన సాంకేతికత రెండు మర్మాలను చూపుతోంది. మనిషి వివక్షణను నియంత్రిస్తోంది. దళారీ వ్యవస్థను అదుపు చేస్తోంది. పాత కాలం నాటి అవరోధాలను అధిగమించేందుకు, వ్యాపారం సజావుగా సాగేందుకు దోమదపడుతోంది.

**రైతు సంక్షేమం**

వ్యవసాయ, సహకార, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ద్వారా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. పంటల బీమా కోసమని ప్రధాని మంత్రి ఫలస్ బీమా యోజనను ప్రవేశపెట్టంది. వివిధ రూపాల్లో పంటలకు వాటిల్లో నష్టాల నుండి రైతును ఆదుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ప్రకృతి వైపరీత్యాల్లో వాటిల్లిన పంట నష్టానికి చెల్లించే నష్టపరిహారాన్ని 50శాతం పెంచింది. అర్హత నిబంధలను సడలించింది. 2017 మార్చి నాటికి 14కోట్ల కమతాలకు భూసారకార్డులను పంపిణీ చేసింది. సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకుగాను పరంపరాగత్ కృషి వికాస్‌యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఇప్పటి వరకు 8,000ల క్లస్టర్లను దీనికై అభివృద్ధి చేశారు. సాగుకు హామీ కల్పించేందుకుగాను ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. జల వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా సాగువిస్తీర్ణాన్ని దిగుబడులను పెంచేందుకు చర్యలు తీసుకుంది.

2015 కొత్త యూరియా విధానం అమలు ద్వారా 17 లక్షల మెట్రిక్ టన్నుల ఏటా అదనపు దిగుబడులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాపితంగా గల వ్యవసాయ మార్కెట్లను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా అనుసంధానం చేసే ఈ-నామ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఒకే దేశం, ఒకే మార్కెట్, ఒకే ఆహార కేంద్రంగా బారత్‌ను రూపుద్దిద్దాలనేది ఈ ప్రయోగాల సారాంశంగా ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి ఉత్తరాదిలో, రెండవది దక్షిణాదిలో మొత్తం రెండు జాతీయ కామధేను బ్రీడింగు సెంటర్లను ప్రారంభించింది. స్వదేశీ పశు సంపద పరిరక్షణకు జాతీయ గోకుల్ మిషనును ప్రారంభించింది. చేపల ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా నీలి విప్తవాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో దేశంలో మత్స్య సంపద 150 లక్షల టన్నులకు పెరిగింది. ధాన్యం. గోధుమ, తృణధాన్యాలు, పప్పుదినుసుల ఉత్పత్తి పెంపుదలను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్ పోటీని తట్టుకునే రీతిలో దేశీయ రైతాంగాన్ని వినూత్న ఆలోచనలు, ప్రయోగాల దిశగా అనేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పిస్తోంది. అధిక దిగుబడులు సాధించేందుకు రైతులకు అన్ని విధాలైన సాధన వనరులను ప్రభుత్వం సమకూరస్తోంది.




## వారణాసిలో జాతీయ గీతాలాపన తప్పనిసరి

**వారణాసి :** మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రతిసభ్యుడు వందేమాతరం, జణగణమన పాడా లని వారణాసి మేయర్ ఆదేశాలు జారీ చేశారు. బీజేపీ కార్పొరేటర్లు ఈ ప్రతిపాదన చేయగానే కాంగ్రెస్, ఎస్పీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. కార్పొరేషన్ సమావేశాలకు ముందు ఖచ్చితంగా జాతీయ గీతం పాడాలని బీజేపీ కార్పొరేటర్ అజయ్‌గుప్త ప్రకటించగానే మిగతా పార్టీలా సభ్యులు వ్యతిరేకించారు. కాంగ్రెస్ సభ్యులు జాతీయగీతాన్ని అవమానపరుస్తూ, కింద పరిచే వ్యాఖ్యలు చేస్తున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ సభ్యులు కోరారు. 2017-18 బడ్జెట్‌పై చర్చను ప్రారంభించడానికి అందరూ సిద్దమైన సమయంలో ఆశ్చర్యంగా బీజేపీ కార్పొరేటర్ అజయ్‌గుప్తా జాతీయ గీతాన్ని తెరపైకి తెచ్చారని సమాజ్‌వారీ పార్టీ కార్పొరేటర్ రవి కాంత్ తెలిపారు. ముస్లిం, హిందూ ఎస్పీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు.

## ఈవీఎంల తో ఎన్నికలకు ముప్పే

### ఢిల్లీ సీఎం కేజ్రీవాల్




**న్యూఢిలీ :** ఢిలీంలలో ఎంసీడీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతా ప్రమాణాలపై ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఢిల్లీ స్థానిక ఎన్నికలు, దేశవ్యాప్తంగా ఉప ఎన్నికలకు ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో వాడిన వాటినే తీసుకువస్తారని ఆయన ఆరోపించారు. 'భారత్‌లో పెద్ద సంఖ్యలో ఈ వీఎంలు ఉండగా, యూపీ నుంచే ఎందుకు తీసుకువస్తున్నారు. మధ్యప్రదేశ్ ఇప ఎన్నికల కోసం యూపీ లోని గోవింద నగర్ నుంచి 300 ఈవీఎంలను వినియోగించడం లేదా బదిలీ చేయడంచేయ కూడదు. దీనిపై ఎన్నికల సంఘంపై ఉన్న ఒత్తిడి ఏమిటి, అని ప్రశ్నించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో ఎన్నికల సంఘం నిర్వహించిన వీవీపీఏటీ యంత్రాల ట్రయల్‌లో ప్రతిసారీ ఓటు బీజేపీకే వెళు తుందని కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న ముగ్గురు ఎస్‌హెచ్‌వోలను ఈసీ సస్పెండ్ చేసి దర్యాప్తు ప్రారంభించిందన్నారు. ఈవీఎంలకు వినియోగిస్తున్న సాఫ్ట్‌వేర్‌ను ఈసీ బహిర్గతం చేయాలని కోరారు. 'అన్ని యంత్రాలు ట్యాంపరింగ్ అయినట్లుగా కనిపించడం లేదు. కొన్ని ప్రాతంల్లో వినియోగిస్తున్న ఈవీఎంలకే ఆ పరిస్థితి. ఈరోజు ఈసీకి లేఖ రాశాను. వాటిని పరీక్షించేందుకు మావద్ద నిపుణులున్నారు' అని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించనున్న స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా పేపర్ బ్యాలెట్లు మాత్రమే వినియోగించాలని కేజ్రీవాల్ మరోసారి డిమాండు చేశారు.

## నల్ల కేబేరులకు 'స్విస్' నోటీసులు

**న్యూఢిల్లీ :** విదేశాల్లో మూలుగుతున్న నల్లధనాన్ని వెనక్కి తెప్పించేందుకుకేంద్రం చర్యలు చేపట్టింది. అక్రమంగా సంపాదించి స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని వెనక్కి తెప్పించేందుకు ముందడుగు వేసింది. సుమారు 10మంది వ్యక్తులకు సంబంధించిన బ్యాంకు వివరాలను స్విస్ బ్యాంకులను కోరింది. పాలనా పరమైనా సాయం పేరిట భారత్ కోరిన ఈ సమాచారాన్ని ఇచ్చేందుకు స్విట్జర్లాండ్ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి ఇప్పటికే స్విస్ ఆదాయపు పన్ను అధికారులు సంబంధిత వ్యక్తులకు నోటిసులు జారీ చేశారు. నెలరోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. ఎవరైనా వ్యక్తులు పన్ను సంబంధిత నేరాలకు పాల్పడి దానికి సంబంధించిన వివరాలను సంబంధిత దేశానికి ఇవ్వాల్సి వచ్చినప్పుడు ఆదేశం చట్టాల ప్రకారం.. సంబంధిత వ్యక్తులకు చివర అవకాశం ఇస్తారు. అందుకు నోటీసులు జారీ చేస్తారు. ఇచ్చిన గడువులోగా నేరుగా సమాధానం ఇవ్వకుంటే వారి వివరాలను బహిర్గతం చేస్తారు. భారత్ అడిగిన వాటిలో రెండు జౌళి వ్యాపార సంస్థలతో పాటు, మరో 8 మంది వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. వీరిలో కొందరి పేర్లు గతంలో సంచలనం సృష్టించిన పనామా పత్రాల్లో కూడా ఉండడం గమనార్హం.

# అడుగంటాయి



- నీళ్లు లేక రిజర్వాయర్లు వెలవెల
- ఉత్తరాదికంటే దక్షిణాదిలో మరీ ఘోరం ...
- పెరగనున్న విద్యుత్ వినియోగం

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా వేడిగాల్పులు పెరుగుతుండగా దక్షిణాదిలోని రిజర్వాయర్లలోనీటిమట్టాలుగణనీయంగాతగ్గిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాకట, తమిళనాడు , కేరళ రాష్ట్రాల్లో మొత్తం 31 పెద్ద రిజర్వాయర్లున్నాయి. వీటిలో ప్రస్తుతం 253.55 టీఎంసీఎఫ్‌టీ నీటి నిల్వలున్నాయి. మార్చి 31 నాటికి ఉండాల్సిన వాస్తవ నిల్వకంటే ఇది 14 శాతం మాత్రమే ఉన్నాయి. ఈ రిజర్వాయర్ల సామర్థ్యం 1,821.88 టీఎంసీ ఎఫ్‌టీ, గత ఏడాది ఇదే సమయంలో ఈ రిజర్వాయర్లలో వాస్తవ నిల్వల కంటే 17 శాతం మాత్రమే ఉన్నది. గత దశాబ్ద కాలంలో వాస్తవ నిల్వల్లో సగటున 27 శాతం నిల్వలున్నాయి. ఏ విధంగా చూసినా గతేడాది నిల్వలకంటే ఈ ఏడు నిల్వలు మరింత పడిపో యాయని కేంద్ర జలసంఘం నివేదిక తెలుపుతోంది. ఉత్తరాదిలో కూడా జలాల నిల్వ పడిపోతున్నప్పటికీ హిమాచల్ ప్రదేశ్ మినహా గతే డాది కంటే మిగిలిన రాష్ట్రాల్లో నిల్వలు బాగానే ఉన్నాయి. దేశంలోని 91 రిజర్వాయర్లలో ఈ ఏడు మార్చి 30 నాటికి 1,858.61 టీఎంసీ ఎఫ్‌టీలున్నాయి. వాస్తవంగా నిల్వలు 5,572.30 టీఎం సీఎఫ్‌టీలు ఉండాలి. ఇది గతసంవత్సరం నిల్వల కంటే 133 శాతం తక్కువ. గత పదేళ్ల సగటు కంటే 102 శాతంతక్కువ. మార్చి, మే నెలలు మధ్యలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని వాతావరణ శాఖ ఇటీవల ప్రకటించింది. నీటి నిల్వలు పడిపోతున్న నేపథ్యంలో ఇంధన శాఖ జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంబించింది. దేశంలో మార్చినెల చివరలో ఉష్ణాగ్రతలు నాలుగు నుంచి ఆరు సెల్సియస్‌లు సాధారణ ఉష్ణాగ్రత కంటే ఎక్కువ ఉండగా, చాలా ప్రాంతాల్లో వేడి గాలులు పెరిగాయి. ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య కాలంలో ఉత్తర భారతదేశంలో విద్యుత్తు వినియోగం56మెగావాట్లుపెరుగుతుందనిఅంచనా,దక్షిణ భారతదేశంలో ఇప్పటికే 42 మెగా వాట్ల వినియోగం పెరిగింది. పశ్చి మప్రాంతంలో అది 50 మెగావాట్లకు చేరుకున్నది. దేశమొత్తం పరిస్థితి గమనిస్తే వేసవిలో విద్యుత్ వినియోగం 165 మెగావాట్లు ఉంటుందని అంచనా.

## సామాజిక న్యాయ వారోత్సవాలు

**రా.వా.ప్రతినిధి ; (గుంటూరు) :** బాబూ జగజ్జీవన్‌రామ్ , పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌లు జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 8వ తేది నుంచి 10వ తేదీ వరకు గుంటూరులోని ఎమ్మెల్సీ డొక్క మాణిక్యవరప్రసాద్‌రావు కార్యాలయంలో బాబూ జగజ్జీవన్‌రామ్, పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ల సైధాంతిక కృషిపై చర్చా కార్యక్రమం జరుగును. ఏప్రిల్ 11వ తేదిన కాటన్ అసోసియేషన్ హాలులో మహాత్మా జ్యోతిరావ్‌పూలే - సిద్దాంతాలు, ఆశయాలు అంశంపై సాయంత్రం 5 గంటలకు కన్న విద్యాసంస్థల డైరెక్టర్ కన్న మాస్టార్ అధ్యక్షతన ప్రధాన వక్తలుగా ఉస్మానియ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె. శ్రీనివాసులు, సామాజిక న్యాయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వైకెలు ప్రసంగిస్తారు. ఏప్రిల్ 13న కాటన్ అసోసియేషన్ హాలులో సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ దార్శనికత అంశంపై అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బత్తుల వీరాస్వామి అధ్యక్షతన ఐఏఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి ప్రధాన వక్తలుగా పాల్గొంటారు.

## ఆయేషామీరా కేసు పునర్విచారణ జరిపించాలి

### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాజకుమారికి తల్లిదండ్రుల వినతి

**రా.వా.ప్రతినిధి ; (గుంటూరు) :** ఆయేషామీరా కేసును పునర్విచారణ జరిపించాలని ఆమె తల్లిదండ్రుల షంషాద్‌బేగం , బాషాలు ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారిని కోరారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో ఆమెను ఆయేషామీరా తల్లిదండ్రులు కలిసి వినతి పత్రం అందజేశారు. తల్లిదండ్రులు షంషాద్‌బేగం, బాషాలు మాట్లాడుతూ ఈ కేసులో నిందితుడు సత్యంబాబు కాదని తాము మొదట నుంచి బెప్తూనే ఉన్నామన్నారు. అప్పట్లో కొన్ని పేర్లు కూడా ప్రభుత్వానికి ,పోలీసులకు ఇచ్చినా రాజ కీయ ఒత్తిళ్ల కారణంగా వారి గురించి విచారణ జరపకుండా కేసును మసిపూసి మారుడుకాయ చేశారన్నారు. కేసుకు సంబంధం లేని సత్యంబాబును అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. మాకు మనశ్శాంతిా, మా కుమారై ఆత్మకు శాంతి చేకూరాలంటే నిజమైన నిందితులను పట్టుకుని జైలుకు పంపాలన్నారు. ఇన్నాళ్లూ జైలుశిక్ష అనుభవించినందుకు సత్యంబాబుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనికి రాజకుమారి స్పందిస్తూ ఆయేషామీరా హత్య కేసును తిరగదోడిస్తామన్నారు. నిజమైన నిందితులను అరెస్ట్ చేయించి ఆయేషామీరా ఆత్మకు శాంతి కలిగేలా చూస్తామని తెలిపారు.

# బీజేపీకి మహాకూటమి భయం !

## ఆర్ఎస్ఎస్‌ను అశ్రయించిన కమలనాథులు

న్యూఢిలి : కాషాయ దళానికి అప్పుడే సార్వత్రిక ఎన్నికల భయం పట్టుకుందా ? 2014 ఎన్నికల్లో విజయం, ఢిల్లీ, బీహారు, పంజాబ్ మినహా వరుసగా జరిగినక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినా 2019లో గెలుపుపై నమ్మకం కలగడం లేదా ? మోడీ చరిష్మా తగ్గుతోందని భావిస్తోందా ? మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశవ్యాప్తంగా వ్యతిరేక పవనాలు వీస్తున్నట్టు కాషాయ పార్టీకి సంకేతాలు అందుతున్నాయా? బీజేపీ ఆందోళనను పరిశీలిస్తే 2019 సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం తప్పదన్న భయం స్పష్టంగా కనిపిస్తోంది. వీటన్నింటికీ మించి వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి బీహారు తరహా మహాకూటమి ఎదురయ్యే అవకావం ఉందని, ఆ కూటమిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదని కమలనాథులు గుర్తించినట్టు ఉన్నారు. బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి బీహారులో జేడీయూ, ఆర్‌జేడీ, కాంగ్రెస్ మహాకూటమిగా ఏర్పడ్డాయి. లక్ష్యం సాధించాయి. బీజేపీని మట్టి కరిపించాయి. ఉత్తరప్రదేశ్‌లోనూ అదే జరుగుతుందని భావించినా రాజకీయ పార్టీలు అహంకారంతో ఆప్రయత్నాలు ఫలించలేదు. యూపీ, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆనందం కూడా ఇప్పుడు బీజేపీలో కనిపించడం లేదు 2019 సార్వత్రిక ఎన్నికల భయం పట్టుకున్నది ప్రతిపక్షాలన్నీ కలసి మహాకూటమిగా ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటన్న అనుమానం కమలనాథుల్లో కలుగుతోంది. దీనికి దీటుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న ఆలోచనలో పడింది. అందుకే తన మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ సాయం కోరింది. 2019లో బీహారు తరహా మహాకూటమి నుంచి బీజేపీకి ముప్పు తప్పదన్న చర్చలు దేశ్యాప్తంగా వినిపిస్తున్నాయి. మోడీ ప్రభుల్వాన్ని గద్దె దించడానికి మహాకూటమి ప్రభుత్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు అంతర్గతంగా చర్చలు కొనసాగిస్తున్నాయి. ఈ విషయం కమలనాథుల చెవిలో పడినట్టు ఉంది. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు కమలనాథుల ఆర్ఎస్ఎస్ సాయం కోరారు. మహా కూటమి సవాల్‌ను అధిగమించడానికి అవసరమైన నూతన వ్యూహం రూపొందించాల్సిందిగా ఆర్ఎస్ఎస్‌ను బీజేపీ వేడుకున్నది ఇటీవల తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకులు నలుగురు -పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌లాల్, సహాయ ప్రధాన కార్యదర్శులు శివప్రకాష్ సింగ్, సౌదాన్‌సింగ్, వి.సతీష్ హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ కీలక నేతలతో మంతనాలు జరిపారు.పార్టీ సంస్థాగతంగా బలహీనంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించాలని, పార్టీ పటిష్టతకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందించాలని బీజేపీ నాయకులు ఆ సమావేశంలో ఆర్ఎస్ఎస్‌కు విన్నవించారు. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఈ శాన్య రాష్ట్రాలోన్ని కొన్ని ప్రాంతాల్లో సంస్థాగతంగా బాగా బలహీనంగా ఉన్నట్టు బీజేపీ గుర్తించింది. అక్కడక్కడా పట్టణ ప్రాంతాల్లోఉనికి ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కనీసం జెండా పట్టుకునే వారు కూడా లేరని భావిస్తోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పరేంద్రమోడీకి ఝలక్ ఇవ్వడానికి మహాకూటమి అంశాన్ని ప్రతిపక్షాలు పరిశీలిస్తుండటంతో కనీసం నాయకత్వమే లేని రాష్ట్రాల్లో రాజకీయంగా లబ్ధిపొందడానికి సంస్థాగతంగా పనిచేయాల్సిన ఆవశ్యకతపై ఆర్ఎస్ఎస్‌తో బీజేపీ నాయకులు చర్చించిట్టె కాషాయ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఓట్ల వాటా 42 వాతం మొత్తం ప్రతిపక్షాల ఓట్ల వాటా 55 శాతం. దీనిని తక్కువ అంచనా వేయడానికి వీలులేదని బీజేపీ భావిస్తోంది. పార్టీని సంస్థా గతంగా మెరుగుపరచుకోవడానికి గ్రమీణ ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించాలని, దళితులు, గిరిజనులను ఆకర్షించగలిగితే బీజేపీ ఓట్ల శాతం పెరగడమే కాకుండా కాంగ్రెస్, ఇతర పార్టీల ఓటు బ్యాంకును దెబ్బతీయవచ్చని కాషాయ పార్టీ యోచిస్తోంది. దళితులు, గిరిజనులను ఆకర్షించడానికి ఆర్ఎస్ఎస్ ఇప్పటికే గ్రామాల్లో కార్యాచరణను చేపట్టింది.

# నగరాల కొలిమి





నగరాలు, పెద్ద పెద్ద పట్టణాలలో ఉష్ణోగ్రతలు పెరిగి వేడి దీవులుగా మారుతున్నాయి. పర్యావరణం తీవ్రంగా కలుషితమవు తున్నందున గతంలో ఏనాడు లేనంతగా ప్రపంచ దేశాలలో ఉష్ణాగ్రతలు నమోదయ్యాయి. ప్రత్యేకించి దీంతో గృహాలలో ఏసీలు, ఫ్రిజ్‌ల వినియోగం పెరిగి అవి విడుదల చేసే హైడ్రోఫ్లోరో కార్బన్స్ కారణంగా కాలుష్యం, తద్వారా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. నగరాలు విస్తరిస్తున్న కొలదీ చెట్ల నరికివేత అధికమైంది. విశాలమైన బహిరంగ ప్రవేశాలు, చిన్న నీటి కుంటలు అంతర్ధారమవుతున్నాయి.వీటి స్థానంలో కొత్త, కొత్త రోడ్లు, వాటి విస్తరణ వేగవంతమైంది. అనేక అంతస్తుల భవనాలు నిర్మాణం భారీగా పెరిగింది. మరోవైపు మురికివాడల సంఖ్య పెరుగుతుంది, వాటిలో నివసిస్తున్న జనం, సౌకర్యాల లేమి, తద్వారా కాలుష్య వాతావరణం, ఉష్ణోగ్రల అధికం కావడానికి దారి తీస్తున్నాయి. కాంక్రీటు, ఇనుము భవనాలు, రోడ్ల నిర్మాణానికి వినియోగించడం వల్ల నగరాలను కాంక్రీట్ జంగిల్స్‌గా నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇండియా స్పెండ్ రివ్యూ అధ్యయనం చేసి తెలియజేసింది. ఐదు నగరాలను తీసుకొని శాస్త్రీయమైన అధ్యయనం నిర్వహించారు.

పగలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, రాత్రిపూట తగ్గుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. అధిక ఉష్ణోగ్రతలు పగలు ఉంటే , రాత్రి చల్లదనం పెరుగుతుందన్నది ఒక వాస్తవ సంకేతం. అంటే కోట్లాదిమంది నివసిస్తున్న నగరాలు వేడిగా ఉంటాయన్నది సంకేతం. గతంలో నగర శివార్లలో వాతావరణం చల్లగా ఉండేది ఇప్పుడది కూడా వేడిగా తయారవుతోంది. పగలు అత్యధిక డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదైతే సాయంకాలం చల్లదనం కూడా పెరుగుతుంది.

ఢిల్లీలో 2011 నుంచి దశాబ్ధికాలంలో ఉష్ణోగ్రత రేంజి 2 డిగ్రీలకంటే తగ్గింది. సాధారణంగా ఢిల్లీలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. చెన్నైలో ఉదయాన్నే పచ్చ దనం విస్తరించిన ప్రాంతాలలో కంటే నగరం నడిబొడ్డు ప్రాంతంలో 3-4.5 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలు అదనంగా నమోదవుతున్నాయి. అలాగే తిరువనంత పురంలో సాయంకాలం చల్లటిగాలులు వీచే సమయంలో పచ్చదనంగల గ్రామీణ ప్రాంతాలలో 3-4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటే నగరంలో ఇందులో సగం ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. కొచ్చిలో అనేక అంతస్తుల భవనాల మధ్య నగరంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదై "ఉష్ణ దీవులను" తలపిస్తున్నాయి. దగ్గర దగ్గరగా నిర్మించిన పలు అంతస్తుల భవనాల మధ్య ప్రాంతంలో కొండ లోయలను తలపిస్తూ, గోడల నుంచి అధిక వేడి విడుదలవుతుంది. ఫలితంగా నగరం మధ్యలో వేడి 4-6 డిగ్రీల సెల్షియస్ అదనంగా ఉంటుంది. శీతాకాలంలో పచ్చదనం ఉన్న ప్రాంతాలకంటే 3 లేదా అంతకుమించి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

భవనాల డిజైన్, నిర్మాణానికి వాడే వస్తువులు, వాతావరణ పరిస్థితులు, ఏసీలు విడుదల చేసే వాయువులు ఇరుకుగా ఉన్న వీధులతో పాటు చుట్టుపక్కల వేడి అధికంగా ఉంటుంది. శివారు ప్రాంతాలలో ఉన్న చెట్లు , భూమిని వేడికి స్వీకరించి ఆ ప్రాంతాన్ని చల్లబరుస్తుంది. అయితే ఆధునిక జీవన విధానంలో వేడిని అధికం చేసే కాంక్రీటు భవనాలు, కాంక్రీటు వీధుల వల్ల ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. భారతదేశంలో ఇటీవల నగరాలు , పట్టణాలతో పాటు గ్రామాలలోనూ కాంక్రీటు భవనాలు, రోడ్లు విస్తరిస్తూ అక్కడ కూడా ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయి. చెట్లు నరికివేత, పచ్చదనం లేకపోవడం వల్ల నగరాలు వేడిగా తయారవుతున్నాయి. ప్రధాన వీధుల్లోనేగాక, చిన్నచిన్న రోడ్లలోనూ చెట్లు ఆటంకంగాఉన్నాయంటూ నరికి వేస్తున్నారు. కాంక్రీటు రోడ్లు ఉంటున్నాయి. చివరకు కాంక్రీటు మిగులుతుంది. కొన్ని ప్రాంతాల్లో రాళ్లు బంకమట్టి కలిపి రోడ్లు వేస్తారు. ఇవి నీటిని పీల్చుకుని ఉష్ణోగ్రతను వెలువరిస్తాయి. దీనివల్ల రాత్రిపూట అనేక గంటల పాటు వేడి కొనసాగుతుంది. 2016 మార్చి నెలలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. 20 ఏళ్లనాడు కోల్‌కతా చెట్ల పచ్చదనం 23.4 శాతం ప్రాంతంలో ఉండగా, 2016లో పచ్చదనం 7.3 శాతం పెరిగింది. 2030 నాటికి పచ్చదనం రమారమి 3 శాతానికి తగ్గిపోతుందని పలు సంస్థలు అంచనావేశాయి. ఈ నిర్మాణాలు ఇలాగే పెరగడం, గ్రామీణ జీవనాన్ని మెరుగుపరిచే చర్యలు లేనట్లయితే నగరాలలో ముఖ్యంగా అన్ని కూడలి ప్రాంతాల్లో పచ్చదనం మాటమరిచిపోవలసి రావచ్చు. అహ్మదాబాద్‌లో 20 ఏళ్లనాడు పచ్చదనం పరుచుకున్న ప్రాంతం 46 శాతం ఉండగా అదిప్పుడు 24 శాతానికి పడిపోయింది. భవనాల నిర్మాణం 132 శాతం పెరిగింది. 2030 నాటికి పచ్చదనం మూడు శాతానికి తగ్గిపోతుందని అంచనా వేశారు. అలాగే మధ్యప్రదేశ్ భోపాల్ నగరంలో 15 ఏళ్ల క్రితం 66 శాతం పచ్చదనం ఉండగా ఇప్పుడు 22 శాతానికి పడిపోయింది. 2018 నాటికి ఇది 11 శాతానికి దిగజారుతుందని నగరం విస్తరణపై అంచనా వేస్తున్నారు. హైదరాబాదు నగరంలో 20 ఏళ్లనాడు 2.71 శాతం పచ్చదనం ఉండగా ఇప్పుడు 1.66 శాతానికి తగ్గిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లోనూ విజయవాడ, విశాఖ పట్నం నగరాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. విశాఖలో పరిశ్రమలు విస్తరణ, చెట్లు నరికివేత తదితర కారణాల వల్ల కాలుష్యం పెరిగి ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. విజయవాడను రాజధాని (రాజధాని అమరావతి) ప్రాంతంగా పరిగణించి రోడ్లు విస్తరణ తదితర కారణాలతో చెట్లును నరికివేయడం వల్ల పచ్చదనం ప్రాంతం వేగంగా తరిగిపోతోంది. రోడ్ల మధ్యలో చిన్న, చిన్న మొక్కలు వేసినా వాటివల్ల వాహనాలు కలిగించే కలుష్యం తగ్గదు, పచ్చదనం అంతగా పెరగదు.

అనేక నగరాలు ఉష్ణదీవులుగా ఉన్నప్పటికీ పలు ప్రాంతాలలో పార్కులు ఏర్పాటు లేదా ప్రతిష్టాత్మక సంస్థలకు కేటాయించిన విశాల ప్రాంతాలలో చెట్లు పెంచడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదాహరణకు వల్ల ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదాహరణకు ఢిల్లీలో లోధిగార్డెన్సు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ బెంగళూరులో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సు, విశాఖలో ఆంధ్రా యూనివర్సిటీ ... ఇలా అనేక నగరాలలో పచ్చదనం విస్తరించిన ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. ప్రజా జీవనం కూడా మెరుగ్గా ఉంటుంది. అనేక నగరాలు జనాభా పెరుగుతూనే ఉంది. ఢిల్లీ జనాభా 2001 - 2011 మధ్య కాలంలో 20శాతం జనాభా పెరిగింది.గరిష్ట, కనిష్ట ఉష్ణాగ్రతలలోనూ బాగా వ్యత్యాసాలున్నాయి. ఒక ప్రాంతంలో వేడి అధికంగా, మరో ప్రాంతంలో కొంచెం తక్కువగా ఉంటుంది. కోటి పది లక్షలకు పైగా జనాభాతో 1484 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఢిల్లీ జనాభా పెరుగుదల ఇతర నగరాల కంటే తక్కువగానే ఉంది. ఢిల్లీ చుట్టుపట్ల నొయిడా తదితర నగరాలు పెరగడమే ఇందుకు కరణం. ఇక చెన్నై దాదాపు 50 లక్షల జనాభాతో 426 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో విస్తరించి ఉంది. చెన్నైలో 1991 - 2008 మధ్యకాలంలో 1.5 శాతం నుంచి 2 డిగ్రీల సెల్షియస్ వరకు ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇలా ఉష్ణోగ్రతలు పెరగడం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నగరాలకు వర్తిస్తుంది. సంప్రదాయ భవన నిర్మాణ విధానాలు అంతరించి కాంక్రీటు భవనాల నిర్మాణం పెరగడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికీ పాకలలో నివసించే ప్రాంతాలు , పచ్చదనం అధికంగా ఉండే ప్రాంతాలు చల్లగానే ఉంటున్నాయి. అక్కడ పగలు ఎండలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాత్రిపూట వాతావరణం చల్లబడుతుంది. ఆధునిక జీవనం తెచ్చిన మార్పు ఇది.

## పట్టణ అభివృద్ధికి 40 కోట్లు .



**రా.వా.ప్రతినిధి; మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** మచిలీపట్న నియోజక, మంత్రి వర్గ విస్తరణలో కొల్లు రవీంద్రకు 6 శాఖలు కేటాయించిన నారాచంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేయు సంధర్బంగా, ముఖ్యమంత్రి మచిలీపట్నం అభివృద్ధికి రూ.40 కోట్లు గ్రాంట్లు విడుదల చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ అన్నారు. పట్టణ ప్రజలందరి తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాగునీటికోసం మీ-కోసంలో అర్జీలు



**రా.వా.ప్రతినిధి; మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** మీ-కోసంలో అర్జీలు.వేసవి కాలం గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని డిఆర్వో చెరుకూరి రంగయ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ మీటింగ్ హాలులో డిఆర్వో అధికారులతో సమవేశమై మీ కోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సమవేశంలో డిఆర్వో మాట్లాడుతూ వేసవికాలం గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, వేసవి దృష్ట్యా ప్రజలు మండుటెండల్లో ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుంటే మంచిదని ఈ విషయాలపై అవగాహన కల్పించాలన్నారు.

## మెడికల్ కాలేజీని నిర్మించండి



**రా.వా.ప్రతినిధి; మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు :** మెడికల్ కాలేజీని నిర్మించాలి. కృష్ణాజిల్లా ముఖ్యపట్టణం అయినటువంటి మచిలీపట్నం ప్రజలు మరియు కోస్తా తీరప్రాంత 25 మండలముల ప్రజలు, విద్యార్ధినీ, విద్యార్ధులు చేయు విన్నపం.

ఎంతో ఘనత గల మచిలీపట్నం నందు స్వాతంత్ర్యం రాక మునుపు విద్యాపరంగా ఎంతో అభివృద్ది చెందిన విద్యాసంస్థలందు విద్య అభ్యసించి ఉన్నత స్థాయిలో వున్నను స్వాతంత్ర్యం వచ్చిన పిదప విద్యాపరంగా అభివృద్ది చేయకుండా మచిలీపట్నంను నిర్లక్ష్య వైఖరి వహించినారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం విద్యాపరంగా డెవలప్‌మెంట్ అగుటకు మచిలీపట్నం నందు జిల్లా వైద్య ఆరోగ్య హాస్పిటల్ మరియు కృష్ణా యూనివర్సిటి, నర్సు ట్రైనింగ్ సెంటర్ మరియు అనేక వసతులు కలవు. కావున ఒక మెడికల్ కాలేజీ నిర్మించాలని కోస్తా తీర ప్రాంత 25 మండలముల ప్రజలు విద్యార్ధులు, విద్యార్ధినులు కృష్ణాజిల్లా ముఖ్యపట్టణం మచిలీపట్నంలో వైద్య కళాశాల నిర్మించవలసిందని ప్రజలందరి తరపున విజయకృష్ణ జనజాగృతి సంస్థ కోరుచున్నది.

## సూక్ష్మ క్రిముల నిరోధక అవగాహన ర్యాలీ




**రా.వా. ప్రతినిధి ; మచిలీపట్నం , వి.నాగేశ్వరరా :** ముఖ్యమంత్రి వైద్య రంగం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని రాష్ట్ర న్యాయ, యువజన సంక్షేమం, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఫార్మసి కౌన్సిల్, కృష్ణాజిల్లా కెమిస్టు డ్రగ్గిస్టు అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన సూక్ష్మ క్రిముల నిరోధక అవగాహన ర్యాలీనీ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి ప్రారంభిస్తూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి వుండాలన్నారు. అనారోగ్యాలు వచ్చినపుడు వైద్యులను సంప్రదించి వారి సలహాలు సూచనల మేరకు మందులు వాడినట్లయితే ఎలాంటి సమస్యలు వుండవని అన్నారు. సూక్ష్మ క్రిములు తమ నిరోధక శక్తి పెంచుకుంటే ఎన్ని మందులు వాడిన పని చేయని పరిస్దితులు ఏర్పడతాయని, వీటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలన్నారు.ప్రభుత్వ వైద్య రంగం అభివృద్ధికి మాతా శిశు సంక్షేమం ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంలో కంటే వైద్య సౌకర్యాలు ఎన్నో రెట్లు మెరుగుపరచినట్లు బందరులో 150 పడకల మాతాశిశు విభాగం ఇటీవల ప్రారంభించుకున్నామని ఉచిత దయాలసిస్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం మంత్రి ఆసుపత్రి ఆవరణలో 15 లక్షలతో నిర్మిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టరు కార్యాలయ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ వ్యాధి నిరోధకత సూక్ష్మ క్రిముల నిర్మూలన పట్ల అవగాహన కోసం ర్యాలీ నిర్వహిస్తున్నారనిన్నారు. అనారోగ్యం రాకముందే తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు దరిచేవని అన్నారు.మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు.

ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా.ఎం.జయకుమార్ మాట్లాడుతూ స్వంత వైద్యం ప్రాణాంతకమని, వైద్యుల సూచన మేరకే మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ కంట్రోల్ ఎడి పి.రాంబాబు, ఆర్ఎంవో అల్లాడి శ్రీనివాసరావు, జిల్లా డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


## వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తి సమగ్ర బీమా

**రా.వా.ప్రతినిధి, మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు :** జిల్లాలోని అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్టులందరూ సమగ్ర భీమా పథకానికి ఏప్రిల్ 11వ తేదిలోగా రూ.198. ప్రీమియం చెల్లించాలని జిల్లా పౌరసంబంధాల అధికారి ఎస్.వి.మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు పూర్తి సమగ్ర భీమా పథకానికి సంబందించి రాష్ట్ర ప్రభుత్వం జి.వో.ఆర్.టి నెం.570 ద్వారా మార్గదర్శకాలు చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ ప్రీమియం వసూలు నిమిత్తం జారీ చేసిన ఉత్తర్వులు నేడు జిల్లాకు అందాయన్నారు. ఈ భీమా కొరకు ఒక్కొక్కరు రూ.198లు వార్షిక ప్రీమియం చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై వార్షికంగా రూ.10లక్షల భీమా కవరేజి ఉంటుదన్నారు. భీమా వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే వర్తిస్తుందని, వారి కుటుంబ సభ్యులకు వర్తించదన్నారు. పూర్తి చేసిన దరఖాస్తును ఏప్రిల్ 11వ తేది సాయంత్రం పనివేళలు ముగిసేలోగా కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ భీమాకు సంబందించిన దరఖాస్తు ఫారములు జిల్లా పౌరసంబంధాల అధికారి, మచిలీపట్నం, డివిజనల్ పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో విజయవాడ, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం కార్యాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జర్నలిస్టు సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని వర్కింగ్ జర్నలిస్టు లందరూ వినియోగించుకోవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు

**భీమా వివరాలు:.**

ప్రమాదంలో మృతి చెందితే - రూ.10లక్షలు, శాశ్వత పూర్తి అంగవైకల్యం- రూ.10లక్షలు, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం-పర్సంటేజి మేరకు, తాత్కాలిక పూర్తి అంగవైకల్యం ఏర్పడితే - వారానికి రూ.5వేల చొప్పున 104వారాల వరకు, మృత దేహాన్ని ఇంటికి చేర్చుటకు - అంబులెన్స్ చార్జీలు రూ.1000, మృతి లేదా శాశ్వత పూర్తి అంగవైకల్యం- ఒక్కొక్కరికి రూ.5000- ఏర్పడిన వారికి పిల్లల విద్యాభ్యాసం నిమిత్తం గరిష్ఠంగా రూ.10వేల వరకు, ప్రమాద సమయంలో వైద్య ఖర్చులు- భీమా మొత్తంలో 10 శాతం కానీ, అనుమతించతగిన ఖర్చులో 40 శాతం ఏది తక్కువైతే అది వర్తిస్తుంది.

## సీట్ల పెంపు లేనట్టే !




### సాధ్యం కాదన్న హోంశాఖ

**న్యూఢిల్లీ :** రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుదలకు తెరపడింది. నియోజక వర్గాల పునర్వ్యవ స్థీకరణ ఇప్పట్లో లేదని తేలిపోయింది. దీంతో ఇంత కాలం పునర్వ్యవస్థీకరణ అంశంపై అటు మీడియాలోనూ , ఇటు రాజకీయ వర్గాల్లోనూ జోరుగా సాగిన ఊహగానాలు పుకార్లుగానే మిలిగిపోయాయి. అయితే ఈపుకార్ల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల అధికార పక్షాలూ బాగానే సొమ్ము చేసుకున్నాయని చెప్పాలి. అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుదలను ఊరిస్తూ రానున్న ఎన్నికల్లో సీటు ఖాయమంటూ పలువురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని అధికార తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలు యధాశక్తి ఉపయోగించుకున్నాయని రాజకీయపరిశీలకులుచెబుతున్నారు.నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్ని అంశాలపైనా, అన్ని కోణాల్లో నిశిత పరిశీలన

### ఊరిస్తున్న పార్టీలకు ఆశాభంగం

జరుపుతోందని తెలుస్తోంది. ఈ విషయంలో తొందరపాటు నిర్ణయం తీసుకోరాదనేతి కేంద్ర ప్రభుత్వం యోచనగా కేంద్రకేబినెట్లోని సీనియరు మంత్రి ఒకరు కేంద్ర మీడియాలో వెలువడే ఎన్ని కట్టుకథలుగా ఆయన కొట్టివేశారు. అయితే కేంద్ర హోం మంత్రిత్వశాఖ అభిప్రాయాన్ని ప్రభుత్వం కోరినట్లుసమాచారంఅందుతోంది.రాజ్యాంగసవరణ జరపకుండాఅసెబ్లీలముఖచిత్రాలను మార్చడం సాధ్యం కాదని కేంద్ర హోంశాఖ అభిప్రాయంగా తెలుస్తోంది. ఇందుకుగాను ఒక బిల్లు అవసరమని చెబుతోంది. ఈ అంశానికి సంబంధించి ఒక నోట్‌ను ఇప్పటి కిపుడు రూపొందించినప్పటికీ తుది అడుగు పడేందుకు చాల సమయం పడుతుందనేది సదరు మంత్రి అభిప్రాయంగా ఉంది...కాగ, 2026 జనాభా లెక్కల తరువాత కానీ అసెంబ్లీల నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సాధ్యం కాదనేది కేంద్రం అభిప్రాయంగా తెలుస్తోంది. ఈలోగా కేబినెట్ నోట్‌ను రూపొందిస్తున్నారనే సమాచారం రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఏతావాతా, నియోజకవర్గాల పునర్వ్యవ స్థీకరణ అంశాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అధికార తెలుగు దేశం, తెలంగాణాలో అధికార టీఆర్ఎస్‌లు సొమ్ము చేసుకున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ ఫిరాయించి వచ్చిన ప్రతినిధులకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఖాయమనే హామీలను రెండు తెలుగు రాష్ట్రాల్లోని అధికార పక్షాలూ తమ పబ్బంగడుపుకునేందుకు ఉపయోగించుకున్నాయనేది పరిశీలకుల వాదనగా ఉంది. కాగా, దక్షిణాదిలో పాగా వేయాలని పావులు కదిపే ఈ విషయంలో నర్మ గర్భంగా వ్యవహరిస్తోంది.

## బందరుకు ఐఎల్ఎం జోన్

**రా.వా.ప్రతినిధి; (విజయవాడ) :** మచిలీపట్నంలో ప్రపంస్థాయి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఎల్ఎం) జోన్ ఏర్పాటు కానుంది బందరు పోర్టు సమీపంలో నూతన విధానంలో అత్యాధునిక ఐఎల్ఎం జోన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది రెండుతెలుగురాష్ట్రాలకుఅందుబాటులోఓ డరేవు నగరం మచిలీపట్నం మాత్రమేనని, ఇక్కడ లాజిస్టిక్ పార్కు ఏర్పాటు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బందరుకు సమీపంలో 200 కిలోమీటర్ల పరిధిలో లక్షలాది ఎకరాల విస్తీర్ణంలో సువిశాల వరి క్షేత్రాలున్నాయని, 21 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేస్తున్నారన్నారు. ఇంత భారీ స్థాయిలో సాగవుతున్న వరి పంటకు ఎగుమతులకు బందరు ఓడరేవు కీలకంగా మారుతుందన్నారు. భవిష్యత్తులో రాజధాని అమరావతి ఆర్థిక కార్యక్రమాలు ఊపందుకోవడానికి కూడా ఈ పోర్టు ముఖ్యపాత్రను పోషిస్తుందన్నారు.

## ముగ్గురు అధికారులపై సమాచార కమీషన్‌కు ఫిర్యాదు

**రా.వా.ప్రతినిధి,మచిలీపట్నం, వి.నాగేశ్వరరావు.** కృష్ణా జిల్లాలో సహ చట్టం 2005, సెక్షన్ 18(1) ప్రకారం రాష్ట్ర సమాచార కమీషన్‌కు యునైటెడ్ ఫర్ ఆర్.టి.ఐ క్యాంపెయిన్ రాష్ట్ర ప్రతినిధి జంపాన శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర సమాచార కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా గృహనిర్మాణ సంస్థ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టర్ ఎస్.సి.హెచ్ బాలు నాయక్, బాపులపాడు మండల పంచాయతీల విస్తరణాధికారి రమణ తదితరులపై రాష్ట్ర సమాచార కమీషన్‌కు ఫిర్యాదు చేశారు.

## రాష్ట్రస్థాయి ప్రథమర్యాంక్:

**రా.వా. ప్రతినిధి ; మచిలీపట్నం , వి.నాగేశ్వరరా :** శివగంగ స్వాతి హై స్కూల్ 9వ తరగతి విద్యార్ధిని జె.రేష్మసాయి రాజమండ్రి ఎడ్యుకేషనల్ స్పెషల్- రాజమండ్రి వారు నిర్వహించిన గోదావరి తెలుగు రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షలలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంక్ సాధించింది. అందుకు పాఠశాల అధినేత వి.ఎన్. ప్రవీణ్, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కె.నరేంద్ర, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు. స్వాతిహైస్కూల్ నుండి 10,7,6వ తరగతులలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినారు. ప్రధానోపాధ్యాయులు కె.రవిబాబు, ఇన్‌చార్జ్ ఎమ్.నాగలక్ష్మీ గార్లు తెలియపరచినారు.

## హెల్త్ కార్డులు రెన్యూవల్ చేయించుకోవాలి.

**రా.వా. ప్రతినిధి ; మచిలీపట్నం , వి.నాగేశ్వరరా :** జిల్లాలోని అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్టు హెూల్త్ కార్డులు కలిగివున్న జర్నలిస్టులందరూ ఏప్రిల్ 30వ తేదీ లోపు రూ.1250లు చలానా ద్వారా చెల్లించి తమ హెూల్త్ కార్డులు రెన్యూవల్ చేయించుకోవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హెల్త్ కార్డు రెన్యూవల్ చేయించుకొను జర్నలిస్టులు తప్పనిసరిగా చాలానా వెనుక భాగములో వారి పేరు ఎక్రిడిటేషన్ నెంబరు, హెల్త్ కార్డు ప్రీమియంం దారుల పన్‌నెంబరు, సెల్ నెంబరు, ఆధార్ నెంబరు నమోదు చేయవలెను.

## 4.87 లక్షలతో 300 మీటర్ల పైపులైను శంకుస్థాపన.



**రా.వా.ప్రతినిధి-మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు:** 14వ వార్డు చాకిరేవుపాలెం సెంటరులో రజకుల వారి వీధిలో మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ రూ.4.87 లక్షలతో 300 మీటర్ల పైపులైను శంకుస్ధాపన చేశారు. ఈ సంధర్బంగా చైర్మన్ మాట్లాడుతూ పైపులైను నిర్మాణం ద్వారా జెండా చెట్టు వీధి, కంచుకోట, భోగిరెడ్డి వారి వీధికి త్రాగునీరు అందుతుందని, ప్రజల సౌకర్యార్ధం పైపులైను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అధేవిదంగా వార్డు నందు శానిటేషన్, రోడ్డు, లైట్లు పూర్తి స్ధాయిలో ఏర్పాటు చేయడమైనదన్నారు. అదేవిదంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పించన్లు, రేషన్ కార్డులు దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్లు, ఎన్.టి.ఆర్. గృహ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరి సొంతి ఇంటి కల నెరవేర్చే కార్యక్రమంలో అనేక మందికి ఫలాలు అందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రతి ఒక్కరూ ఉపయోగపడేలావార్డును అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి జరుగతుందని తెలియజేశారు. ఈ కార్యమ్రంలో చైర్మన్‌తో పాటు ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మాణ్యం, చిన్నం శివ, కార్యదర్శి దింటకుర్తి సుధాకర్, మరకాని పరబ్రహ్మాం, డి.ఇ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# సమసమాజం లక్ష్యంగా రిజర్వేషన్లు ...



దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. అందుకు అసమానతలులేని సమాజం అత్యావశ్యకం. దీన్ని గుర్తించిన రాజ్యాంగకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యతో అంతరాలను రూపుమాపవచ్చని భావించారు. దీనిలో భాగంగా భారత సమాజాన్ని అనేక యుగాలుగా అతలాకుతలం చేస్తున్న అంటరానితన్ని రూపుమాపేందుకు ఎస్సీ, ఎస్టీ కులాలకు రిజర్వేషన్లు కల్పించారు. చిన్నకులాలని చిన్నచూపు చూడబడుతున్న బీసీలకు కూడా వీటిని విస్తరించారు.

**భూమి, వనరులు, డబ్బు, పరిశ్రమలు అతికొద్దిగా ఉన్న అగ్రవర్ణాల చేతిలో ఉండగా, విద్య,కొద్దిపాటి ఉద్యోగాల్లో ఉన్న రిజర్వేషన్లను చూసి వారు అసూయ చెందడం సరికాదు...**

దేశజనాభాలో 15 శాతం ఎస్సీలు, 7.5 శాతం ఎస్టీలు, బీసీలు 52 శాతం మంది ఉన్నారు. అయితే వారి జనాభాకు తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాల్లో ఈనాటికీ వారి భాగస్వామ్యంలేదు. దేశంలోని ఎస్సీ 8, ఎస్టీ 7.5 శాతం ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. అలాగే బీసీ జనాభా 52 శాతం ఉండగా, 6 శాతం మంది ఉద్యోగులు ఉన్నారు. మరి మిగతా ఉద్యోగాలన్నీ ఎవరు తీసుకుంటున్నారు ఇవన్నీ కేవలం 15 శాతంగా ఉన్న ఉన్నత వర్గాలు కొల్లగొడుతున్నాయి. ఇది చాలదన్నట్లు రిజర్వేషన్లపై విషం కక్కుతున్నారు.

అంబేద్కర్ రిజర్వేషన్లను కేవలం పదేళ్లు మాత్రమే అమలు చేయాలన్నారు. ఆ కాలంలోనే వారి సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అయితే నామ మాత్రంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్న ప్రభుత్వాలు వాటిని గత 70 ఏళ్లుగా ఓట్ల బ్యాంకుగా మార్చుకున్నాయి తప్పితే ... ఇంకా కులం గోడలు ఏమాత్రం కూలలేదు సరికదా.. మరిన్ని అవహేళనలు, దాడులు నానాటికీ ఆయా వర్గాల మీద పెచ్చరిల్లుతున్నాయి. సమాజంలో ఉన్నత కులంగా గౌరవాభిమానాలు అందుకుంటూ, ఆర్థికంగా నిలదొక్కుకున్నా రిజర్వేషన్లు పొందుతున్న వ్యక్తులను చూసి ప్రతి ఒక్కరూ నీకేం బాబు రిజర్వేషన్ ఉంది హాయిగా సీటు వస్తుంది, లేదా ఉద్యోగం కొట్టేస్తాం అంటుంటారు. ఇది కేవలం అపోహమాత్రమే ..దేశంలో 15 శాతం మంది అగ్రకులాలు ఉండగా ఇప్పటికీ అనేక తరాలుగా వారే అత్యున్నతస్థాయి ఉద్యోగాల్లో ఉన్నారు. భూమి, వనరులు, డబ్బు, పరిశ్రమలు అతికొద్దిగా ఉన్న అగ్రవర్ణాల చేతిలో ఉండగా, విద్య,కొద్దిపాటి ఉద్యోగాల్లో ఉన్న రిజర్వేషన్లను చూసి వారు అసూయ చెందడం సరికాదు...

**ఆర్యులు అభద్రత నుంచి బయట పడటానికి భారతదేశ ద్రవిడ సమాజాన్ని వర్గాలు, కులాలు, మతాలుగా వర్గీకరించింది**

## రాజ్యాంగంలో మాత్రమే అందరూ సమానులు

రాజ్యాంగం భారతదేశంలోని మనుష్యులందరూ సమానమే అని చెబుతుంది. అయితే ఎలా సమానం అవుతుంది ? రాజకీయం, డబ్బు, భూమి కొద్దిమందిగా ఉన్న వారి చేతుల్లో ఇమిడిపోగా, సమాజంలో అన్ని సదుపాయాలు అందుకుంటున్న భోజ్యులకు కాయా,కష్టం చేసే వర్గాలకు చదువును దూరం చేసి అమానవీయంగా ప్రవర్తించడం మనిషితనానికి మాయని మచ్చ.

అయినా సరే రిజర్వేషన్లతో దోచుకుతింటున్నారని ప్రచారం చేస్తుంటే , దీనికి రాజకీయ పార్టీలు కూడా వంతపాడుతూ సమాజంలో అంతరాన్ని సృష్టిస్తున్నాయి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇంత చేశాం...అన్ని చేశాం అని చెబుతాయే తప్ప, ఆపేరుతో జరిపే అవినీతి ఎంతో చెప్పరు, భూమి, డబ్బు, పరిశ్రమలు, పదవులు ఎవరి చేతుల్లో ఉన్నాయో ప్రభుత్వాలు తెలపవు. అందుకు కారణం వారు కూడా దానిలో భాగస్వామ్యులు కావడమే...ఇది చాలదన్నట్లు ఇప్పుడు నయావాదం ముందుకొచ్చింది. దేశవ్యాప్తంగా ప్రతి కులం ముందుకొచ్చిరిజర్వేషన్లుకల్పించమనడం...

**మహాత్ముడు మనోవిచారానికి గురై ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కస్తురీబాయి మీ దగ్గరకు వచ్చి చెంగుపట్టి నాకు పతి భిక్షపెట్టమన్నందుకు మీరు దేశంలో కలిసి ఉంటానికి అతికష్టంమీద ఒప్పుకున్నారు.**

బీజేపీలోనికాషాయదారులు రిజర్వేషన్లను రద్దు చేయాలనడం... మహాత్ములు కలలుగన్న సమాజం సమసమాజం అదే నెరవేరితే రిజర్వేషన్లను తక్షణమే తొలగించాల్సిందే. కాని కాషాయపార్టీ మనువాదాన్ని ముందుకు తెచ్చి, దేశ ప్రజల్లో అసమానతను, అనైఖ్యతను సృష్టించి దేశ విచ్ఛిన్నానికి పాలకులు కంకణం కట్టుకున్నారు.దీనికి సమగ్రాభివృద్ధితో పనిలేదు... సమాజంలోని కొన్ని వర్గాలు అన్నింటిలో ముందుకు పోవడమే దాని లక్ష్యం...

ఆర్యులు అభద్రత నుంచి బయట పడటానికి భారతదేశ ద్రవిడ సమాజాన్ని వర్గాలు, కులాలు, మతాలుగా మర్చి వారిలో వారికి చిచ్చుపెట్టి మనుధర్మశాస్త్రం పేరిటి వారిని ఎప్పటికీ కలిసుండకుండా విధానాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దారు. పంచమవేదం పేరిట అనాగరికంగా ప్రవర్తిస్తున్నారు. అందులో సమిధలైన దళితులు అంటరాని వారిని చేసి నీచత్వాన్ని వెళ్లగక్కారు. మాకు కావాల్సింది 125 అడుగుల అంబెద్కర్ విగ్రహం కాదు... ఆయన ఆకాంక్షల్ని నిజం చేసే సమసమాజాన్ని... ఇవి చేయలేకే ప్రభుత్వాలు విగ్రహాలు, స్థూపాలు అంటూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నారు.

## దాదా సాహెబ్ మీ కలలు.. కల్లలయ్యాయి

సాటి మనిషిని మనిషిగా గుర్తించకుండా యుగయుగాలుగా అణచివేసినా అసమాన ప్రతిభాపాటవాలతో బురదలో వికసించిన కమలానివి నీవు దాదాసాహెబ్. రాజ్యాంగ రచన మొదలు అనేక వ్యయప్రయాసల కోర్చి ఈ దేశాన్ని సమున్నతంగా తీర్చిదిద్దాలని ఎంత ప్రయత్నించినా స్వప్రయోజనం పరమావధిగా భావించే నయా కార్పొరేట్ రాజకీయవాదులు సమాజాన్ని నువ్వున్నప్పటికంటే ఎక్కువగా దిగజార్చారు. అందుకోసం ఎంతకైనా తెగిస్తున్నారు.. మైనార్టీలను, దళితులను ఊచకోతకు గురిచేస్తున్నారు. దాదా సాహెబ్ నువ్వుంటే మళ్లీ మకో ప్రత్యేక దేశం కావాలని బీష్మించేవాడివి. అవును అప్పుడు ఇదే విషయంపై పట్టుబట్టావని మహాత్ముడు మనోవిచారానికి గురై ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కస్తురీబాయి మీ దగ్గరకు వచ్చి చెంగుపట్టి నాకు పతి భిక్షపెట్టమన్నారని, అతికష్టంమీద మీరు దేశంలో కలిసి ఉంటానికి ఒప్పుకున్నారు. ఇప్పుడు చూడండి ఉనా ఘటనను, నిన్నకాక మొన్న జరిగిన రాజస్థాన్ దాడుల్ని...ఆహారంపై ఆంక్షల్ని.. మహాత్ముడిని బలితీసుకున్న క్రూరులు ఎంతకు బరితెగిస్తున్నారో...మహాత్ముడు , మీరు కన్నకలలు కల్లలయ్యాయి. అందుకే బాబా ఒక్కొక్కరూ ఒక్కో బాబాసాహెబ్‌గా మారే దృఢసంకల్పాన్ని మాకివ్వండి...సమాజిక న్యాయం కోసం పాటుపడే శక్తి ఇవ్వండి.

బోసు

# ఎస్బీఐ విలీన బ్యాంకుల్లో 'వీఆర్ఎస్'

## 2800 మంది ఉద్యోగులు దరఖాస్తు

**ముంబై :** భారతీయస్టేట్‌బ్యాంకులో విలీనమైన బ్యాంకుల్లో స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) హడావుడి మొదలైంది. ఏప్రిల్ 1 నుంచి భారతీయ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్కోర్ , భారతీయ మహిళ బ్యాంక్‌లు విలీనమైన సంగతి తెలిసిందే. విలీన అనంతరం ప్రకటించిన స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) పథకం గడువు ఐదు వరకు ఉంటుందని భారతీయ స్టేట్ బ్యాంక్ ఛైరన్ అరుంధతీ భట్టాచార్య తెలిపారు. విలీన బ్యాంకులన్నిటిలో కలిపి సుమారు 12,500 మంది వీఆర్ఎస్‌కు అర్హులుగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. ఇందులో 2, 800లమందిఉద్యోగులుమాత్రమేతాము స్వచ్ఛందంగా పదవీ విరమణ తీసుకుంటామని దరఖాస్తు చేశారన్నారు. వీఆర్ఎస్ తీసుకునే వారికి కొన్ని ప్రమాణాలను నిర్దేశించినట్లు ఆమె తెలిపారు. బ్యాంకు సర్వీసులో కనీసం 20 సంవత్సరాల అనుభవం లేదా 55 సంవత్సరాల వయోపరిమితిలో ఏఒక్కటి సరిపోయిన ఉద్యోగైనా వీఆర్ఎస్‌కు అర్హులన్నారు. ప్రకటించిన పథకం కొంద దరఖాస్తు చేసుకున్న అర్హుల అభీష్టం మేరకు ఎలాంటి వివక్షకూ చోటివ్వకుండావారివారిదరఖాస్తులనుఆమోదిస్తావన్నారు. విలీనం తరువాత ఎస్బీఐలో సిబ్బంది సంఖ్య 2,70,011కి పెరిగింది. ఇందులో విలీన బ్యాంకులు, భారతీయ మహిళ బ్యాంకు సిబ్బంది 69,191 మంది ఉన్నారు. విలీనం తరువాత ఆస్థుల పరంగా ప్రపంచంలోని మొదటి 10 స్థానాల్లో ఉన్న దిగ్గజ బ్యాంకుల్లో ఎస్బీఐ ఒకటిగా నిలిచింది. మొత్తంగా77కోట్లమందిఖాతాదారులను కలిగిఉంది. 24,000లకుపైగాశాఖలున్నాయి. దేశ వ్యాపితంగా59,000లకుపైగా ఏటీఎంలు ఉన్నాయి. విలీన బ్యాంకుం డిపాజిట్ల విలువ రూ. 26లక్షల కోట్లుగానూ, రుణాల విలువ రూ, 18.50 లక్షల కోట్లుగానూ ఉంది.

# వధ్యశాలలపై నిషేధం
# తోలు పరిశ్రమకు భారీ దెబ్బ



**లక్నో :** వధ్యశాలలపై నిషేధం విధిస్తూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అమలు జరిపే ఆదేశాలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ అనేక నష్టాలకు దోహద పడేవిగా ఉన్నాయి. ప్రత్యక్షంగా లక్షలాది మంది ఉపాధికి గండికొడుతోంది.పరోక్షంగా తోలు పరిశ్రమ విలువ రూ.12 బిలియను డాలర్లుగా ఉంది. ప్రపంచ తోలు ఉత్పత్తుల మార్కెట్లో తొలి ఐదు స్థానాల్లో భారత్ నిలుస్తోంది ఈనేపథ్యంలో బీజేపీ అత్యుత్సాహంతో అమలు జరుపుతున్న వధ్యశాలల నిషేధం దేశీయ తోలె తయారీ రంగానికి అవసరమైన ముడి సరుకు కొరతను సృష్టిస్తోంది. దేశీయ తోలు తయారీ రంగం తన అస్థిత్వాన్ని కాపాడు కోవాలంటే తయారీ లేదా ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన అనివార్యతను కల్పిస్తోంది. విదేశాల నుంచి అధిక ధరలకు ముడిసరుకును దిగుమతి చేసుకుని తయారు చేసే తోలు ఉత్పత్తుల మార్కెటింగు మరో విషమ సమస్యగా సవాలు విసురుతోంది. దేశీయ మార్కెట్ పోటీ, గిరాకీకి అనుగుణంగా నాణ్యమైన తోలు ఉత్పత్తులు చేయలేని నిస్పహాయతలో తోలు పరిశ్రమ పడే ప్రమాదం పొంచి ఉంది. అదే సమయంలో అంతర్జాతీయ తోలు ఉత్పత్తుల పోటీని తట్టుకోగలగడమూ దేశీయ తోలు పరిశ్రమకు సవాలుగా పరిణమిస్తోంది. దిగుమతి చేసుకునే ముడి సరకుకు, ఉత్పత్తి ఎగుమతులకు జరపాల్సిన అదనపు భారాన్ని తట్టుకుని అంతర్జాతీయ మార్కెట్ పోటీకి నిలదొక్కుకోవడం అసాధ్యమని దేశీయ తోలు పరిశ్రమ వర్గాలు నిరాశ చెందుతున్నాయి.

అతి పెద్ద రాష్ట్రంగానే కాక తోలు ఉత్పత్తుల ముడిసరుకును అధికంగా సరఫరా చేసే రాష్ట్రంగానూ ఉత్తరప్రదేశ్‌కు పేరుంది. దీని తరువాత స్థానంలో పంజాబ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లు నిలుస్తాయి. తోలు ఎగుమతుల మండలి (కౌన్సిల్ ఆఫ్ లెదర్ ఎక్స్‌పోర్ట్) సమాచారం ప్రకారం భారతదేవం ఏటా సుమారు మూడు బిలియన్ల చ.అడుగుల ముడి తోలును తయారు చేస్తోంది. ఇందుకు దేశీయ పశుసంపదే వెన్నెముకగా నిలుస్తోందనడం అతిశయోక్తి కాదు. ప్రపంచ ఆవులు - ఎద్దులు, గేదెలె-దున్న పోతుల సంఖ్యలో 21 శాతం వాటాను భారత్ ఆక్రమించింది. గొర్రెలు, మేకల సంఖ్యలో 11 శాతం వాటాను ఆక్రమించింది. ముడిసరకు సమృద్ధిగా లభ్యమవుతున్న పరిస్థితి ప్రపంచ తోలు మార్కెట్లో భారత్‌కు మినహా మరే దేశానికీ లేదంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుత వధ్యశాలల నిషేధాజ్ఞల కారణంగా సుమారు 2, 000ల తోలుశుద్ధి పరిశ్రమలు ముడిసరుకు కొరతతో ఇప్పటికే నలిగిపోతున్నాయి.



**ఎగుమతుల పతనం :** వాస్తవానికి దేశీయ తోలు ఉత్పత్తుల ఎగుమతులు అథోముఖం చూస్తున్నాయి. గత సంవత్సరంలో పాల్చితే 2015 -'16 సంవత్సరానికి గాను 9.86శాతం పతనాన్ని చవి చూశాయి. గత సంవత్సరం రూ.6.49 బిలియను డాలర్ల విలువైన ఎగుమతులు జరగ్గా 2015 -16లో రూ.5.85 బిలియను డాలర్లకే ఎగుమతులు పరిమితుమైనాయి. ఈనేపథ్యంలో బీజేపీ అమలు జరిపే వధ్యశాలల నిషేధాజ్ఞలు దేశీయ తోలు పరిశ్రమ కష్టాలను మరింతగా పెంచేందుకు తద్వారా మోడీ ప్రచారం చేసుకునే 'భారత్‌లో తయారీ' విధానానికి విఘాతకారిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. కాగా, ఏటా 15-20 శాతం వరకు శుద్ధి చేసిన తోలు దిగుతులు పెరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ముడిసరకు లభ్యం కాని పరిస్థితిలో విదేశీ ముడిసరుకు దిగుమతుల కోసం పరిశ్రమ వర్గాలు పరుగులు తీయడం ఖాయం. ఈక్రమంలో పెరిగే విదేశీ ముడిసరుకు దిగుమతులు దేశీయ మార్కెట్‌కు అదనపు భారంగానే నిలుస్తాయని పరిశ్రమ వర్గాలు వాపోతున్నాయి. ఈ అదనపు భారాన్ని తట్టుకునేందుకు బీజేపీ ప్రభుత్వం ఇంత వరకు చొరవ చూపలేదని పరిశ్రమ వర్గాలు విమర్శిస్తున్నాయి.

# కృష్ణా విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్.



**రా.వా.ప్రతినిధి;మచిలీపట్నం,వి.నాగేశ్వరరావు.:** కృష్ణా విశ్వవిద్యాలయం దాని అనుభంద కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశాల కొరకు విశ్వవిద్యాలయం ఈ నెల 28,29,30 వ తేదిలలో పరీక్షలు నిర్వహించనున్నది. ఈ రోజు విశ్వవిద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ వారి ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానం ద్వారా స్వీకరిస్తున్న అప్లికేషన్స్, అడ్మిషన్స్‌ను పెంచుటకొరకు తీసుకోవలసిన విధివిదానాలపై విశ్వవిద్యాలయం దాని అనుబంద కళాశాలల ప్రిన్సిపాల్, పిజి డైరెక్టర్లతో సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యస్.రామకృష్ణారావు ముఖ్య అతిధిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ అనుబంధ కళాశాలల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం అందరూ కలిసి డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థుల ఉన్నత చదువులలో చేరుటకు ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.కె.సుందరకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం పాసైన డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు ప్రొవిజినల్ డిగ్రీలు సకాలంలో అందించి వారు అడ్మిషన్స్ పోందుటకు మార్గం సుగమం చేసారని తెలిపారు. అడ్మిషన్స్ డైరెక్టర్ డి.డి.రామశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్స్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుట కొరకు ఒక కమిటిని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే అనుభంద కళాశాలలు కూడా పూర్తిగా అడ్మిషన్స్ పొందుట కొరకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సంధర్భంగా అడ్మిషన్స్ ప్రక్రియకు సంబంధించి అనుభంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ యొక్క సందేహలను నివృత్తి చేస్తారు. ఈ సమావేశంలో అడ్మిషన్స్ డైరెక్టర్ డా.డి.రామశేఖర్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ డా.భవాని, డా.కోటేశ్వరరావు మరియు వివిధ శాఖల విభాగాధిపతులు డా.బ్రహ్మాచారి, డా.కిరణ్ కుమార్, డా.బాబు రెడ్డి, అనుభంద కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# నగదు కొరతతో ఉక్కిరి బిక్కిరి



**హైదరాబాద్ :** అసలే ఎండలు ఆపై ఉక్కపోతతో అల్లాడుతున్న జనాలు ... నగదు కొరతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ మధ్య కరెన్సీకి కొరత ఏర్పడటంతో అత్యధిక శాతం ఎటిఎంలు ఖాళీగా కనిపిస్తున్నాయి. నో క్యాష్ బోర్డులు వెక్కిరిస్తున్నాయి. ఏప్రిల్ 1వ తేదీనైనా పరిస్థితి సర్దుమణుగుతుందని భావించి ప్రజానీకానికి నిరాశే మిగిలింది. ఏటీఎంలలో డబ్బులు లేకపోవడంతో వేతన జీవులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. 1వ తారీఖు వెచ్చి వెళ్లిపోయింది. జీతాలు పడినా ఉద్యోగుల ఖాతాల్లో డబ్బులున్నా... చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి నెలకొంది. జేబులో పచ్చనోటు పడి ఎన్నాళ్లయిందో అని కొందరు పేర్కొంటున్నారు. డబ్బులు విత్‌డ్రా చేసుకుందామని ఏటీఎంల వద్దకు వెళితే అవి పనిచేయడం లేదు. దీనికి తోడు మాతృశాఖలకు వెళ్లి కనీస అవసరాలకు నగదు విత్‌డ్రా చేద్దామన్నా సరిపడా డబ్బులు ఇవ్వలేమని బ్యాంకు సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. కొన్ని బ్యాంకులు మాత్రం పరిమితంగా నగదు విత్‌డ్రాకు అనుమతి ఇస్తున్నారు. హైదరాబాద్ నగరంలో 5 వేల ఏటీఎంలు ఉండగా, అందులో 95 శాతం మేర పనిచేయడం లేదు. ఔట్ ఆఫ్ సర్వీస్ లేదా నో క్యాష్ బోర్డులే దర్శన మిస్తున్నాయి. ఎండను సైతం లెక్క చేయకుండా ఉద్యోగులు, ప్రజానీకం ఏటీఎంల ముందు నిరీక్షిస్తున్నారు. 1,2 తేదీల్లో బ్యాంకులకు సెలవు కావడంతో తమ తమ జీతాలు తీసుకునేందుకు పెద్ద ఎత్తున ఏటీఎంల ముందు బారులు తీరారు. కొందరైతే ఏకంగా కార్యాలయాల్లో పర్మిషన్‌లు తీసుకొని బ్యాంకులకు పరుగులు తీశారు. నెల మొదటి వారంలో చెల్లించా ల్సినపాల బిల్లు, పేపర్ బిల్లు, నిత్యావసర సరుకులు, విద్యుత్, ఇంటి అద్దె .... ఇతర అవసరాలకు డబ్బులున్నా ఎవరికీ నగదు చెల్లించలేదని దుస్థితి నెలకొంది. మరో వారం రోజుల పాటు నగదు కష్టాలు ఉంటాయని బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో సామాన్య ప్రజానీకాన్ని నగదు కష్టాలు వెంటాడుతున్నాయి. పెద్ద నోట్ల రద్దు తరువాత రెండు మూడు నెలల పాటు డబ్బులకు ఇబ్బంది పడ్డ జనం తాజాగా ఏటీ ఎంలలో డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు మళ్లీ మొదటి కొచ్చాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ డబ్బులు తాము తీసుకోవడానికి మేమెందుకు ఇబ్బంది పడాలి అంటూ ప్రశ్నిస్తూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఏటీఎం సెంటర్లలో పూర్తిస్థాయిలో నగదు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు. నగదు రహిత లావాదేవీల పేరుతో ఏటీఎంలో డబ్బులు లేకపోవడంతో ఉద్యోగులు, కార్మికులు, సాఫ్ట్‌వేర్ విభాగంలో పనిచేసే ఉద్యోగులు పడరాని పాట్లు పడుతున్నారు.



జగ్జీవన్‌రామ్ జయంతి రోజున వెలగపూడిలో ఉన్న విగ్రహనికి పూలమాల వేసి నివాలిలర్పించిన జడ్పీటీసి సభ్యుడు బెజవాడ నరేంద్ర బాబు





సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ,వారపత్రిక
రాజధాని వార్తలు
క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం:9440662699
Email : Info@rajadhanivartalu.com

సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి, పరిసర ప్రాంతగ్రామస్తులకు శుభవార్త
10వ, తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office, DTP ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
వివరాల కోసం
76809 94455

## రామకృష్ణా ఉన్నత పాఠశాలలో
# డా॥ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**రా.వా. ప్రతినిధి,అమరావతి :** అమరావతిలోని రామకృష్ణా ఉన్నతపాఠశాలలో ఏప్రిల్ 13న డా॥ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగనుందని హైస్కూల్ కరస్పాండెంట్ మల్లెల శ్రీనాథ్‌చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమానికి సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యాల వరప్రసాద్, జెడ్.పి.ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్యే, గద్దె రామ్మోహనరావు,ఎమ్మెల్యే కొమ్మలపాటిశ్రీధర్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌కాంతిలాల్‌దండే మల్లెల అనంతపద్మానాభరావు,మరికొంతమంది అధికారులకు,స్థానికులుపాల్గొంటున్నారు. డా॥అంబేద్కర్ మనందరినీ ఆదర్శనీయండని ఆయన నుంచి మనం ఎంతో నేర్చుకుని ఈ దేశానికి దిశా నిర్దేశం చేయవలసిన బాధ్యత మన యువ ప్రజానికానికి ఉందని ఆయన తెలిపారు.






## కొడుక్కి మంత్రి పదవి సరే..
# ప్రజలకు ప్రత్యేక హోదా సంగతేంటి ?

> కంటిలోని నలుక, కాలిలోని ముల్లు
> చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ
> ఇంటిలోని పోరు ఇంతింత కాదయ
> విశ్వదాభిరామ.. వినుర వేమ






అని వేమన శతకకారుడు ఎప్పుడో చెప్పాడు ...ఇంటిలోని పోరు బయటికి చెప్పుకునేది కాదు..అనుభవిస్తేనే తెలుస్తుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత లోకేష్‌ను మంత్రి చేయాలని కుటుంబసభ్యులు ఒత్తిడి చేశారని పత్రికలు రాశాయి. అయితే సీనియర్ హీరో బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వకుండా తన కుమారుడి ఇస్తే ఏమైనా నొచ్చుకుంటారేమో అని చంద్రబాబునాయుడు సందేహిస్తూ కాలయాపన చేయడం దీనిపై కోడలు నారా బ్రహ్మిణి తండ్రి బాలకృష్ణతో మాట్లాడి ఓకే చేసుకున్న తర్వాత నెమ్మదిగా పావులు కలిపిన తెలుగుదేశం అధినేత ఎమ్మెల్సీగా లోకేష్ ఎన్నికయ్యేట్టు చేశారని మాధ్యమాలు పేర్కొన్న విషయం తెలిసిందే.. ఎమ్మెల్సీ కావడం ఆపై మంత్రి పదవి ఇవ్వడం వెంటవెంటనే జరిగాయి. మంత్రి పదవి ఒక్కరికే ఇస్తే బాగుండదని మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పేరుతో 11 మందికి చోటు కల్పించారు. దీన్లో నలుగురు ప్రతిపక్షానికి చెందిన వాళ్ళు ఉండటం హైలెట్.. ఇలా కుమారుడి కోరిక తీర్చి పితృ ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాన్ని ఎప్పుడు నెరవేర్చుకుంటారు. బాబు వస్తే జాబు వస్తుందని నమ్మి ఓట్లు వేసిన యువకులను ఎదిగివచ్చిన కొడుక్కి ఉద్యోగం రాలేదని కుంగిపోయే తల్లిదండ్రుల పరిస్థితిని ముఖ్యమంత్రి అర్థం చేసుకొని తక్షణం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించాలి. రాష్ట్రంలోని లక్షా ఇరవై ఐదు వేల ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వం ఎప్పుడెప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందా అని కోటి కళ్లతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువకులకు చంద్రబాబు దీనిపై స్పష్టమైన హామీ ఇవ్వాలి... చదివిన చదువులుకు ఉద్యోగం లేక ఇంట్లో వాళ్లకు భారం కాలేక రాష్ట్రంలోని యువకులంతా ఆత్మన్యూతతో జీవిస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టించాలి. రాష్ట్రంలోని నిరుద్యోగ యువకుల కోసం పరిశ్రమలు స్థాపిస్తాం అని చెప్పుకునే ప్రభుత్వం ఈ మూడేళ్లలో ఎన్ని పరిశ్రమలు స్థాపించి, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో తెలియచేయాలి... ప్రత్యేక హోదా వస్తే తప్పకుండా ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఎదురుచూసిన ప్రజలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలు పొందాలని లక్షలు తగలేసి కోచింగ్ సెంటర్లను పోషిస్తూ, పోస్టులు ఎప్పుడు పడతాయా అని ఎదురు చూస్తున్న నిరుద్యోగులపై ఆయన దృష్టి సారించాలి. ప్రత్యేక హెూదా కోసం పట్టుపడి ఉంటే ఇప్పటికే తప్పకుండా పరిశ్రమలు ఏర్పాటయ్యి కొద్దోగొప్పో ఉపాధి కలిగేదని ఈ రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గమనించాలి. అన్యాయంగా విభజించారని విమర్శించడం కాదు.. ఈ రాష్ట్రానికి ఏం న్యాయం చేయబోతున్నారో చెప్పండి..కబుర్లతో కాలక్షేపం కాదు, పనులతో సమాధానం చెప్పండి.. కలియుగ దైవం నివసించే తిరుపతి బహిరంగ సభలో వెంకయ్యానాయుడులు పదేళ్లు అంటే చంద్రబాబు 15 ఏళ్లు ప్రత్యేక హోదా అని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొన్న నాయకులు రాష్ట్ర యువతకు సమాధానం చెప్పాలి. .రాజకీయ నాయకులు ,కుటుంబ వారసత్వాలు నెరపుతారు.. వారిని పల్లకీలో ఎక్కించుకొని మోసే బోయీలైన ప్రజలు మాత్రం నిత్యం అగచాట్లతోనే గడపవలసి వస్తోంది. దీనికి చరమగీతం పాడే సమయం వచ్చింది. ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చకపోవడం అవినీతికంటే నేరం.. యువకులు, మేథావులు, సామాజిక వేత్తలు ముందుకు రండి... హక్కులు సాధించేవరకు పోరాడదాం..


**-ఖాన్**






# ప్రధమ సమసమాజ సిద్ధాంత కర్త జ్యోతిరావ్ పూలే

**(189వ జయంతి సందర్భంగా)**



జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే 1827 ఏప్రిల్ 11న జన్మించారు. మహారాష్ట్రకు చెందిన ఈ సంఘసంస్కర్త స్త్రీలకు విద్య నిషేధించిన మనుస్మృతిని తిరస్కరించారు. మానసిక బానిసత్యం నుండి శూద్రులను కాపాడాలని త్రితీయ రత్న అనే నాటకాన్ని రచించాడు. సమాజంలో పాతుకుపోయిన ఆచారాలను, మూఢ నమ్మకాలను ఖండించాడు. జోత్యీరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని యాదవ కులానికి చెందిన కుటుంబంలో జన్మించారు.

ఈయన తండ్రి గోవిందరావు ఒక కూరగాయల వ్యాపారి. తల్లి ఇతనికి 9 నెలల పసిప్రాయంలోనే చనిపోయింది. ప్రాథమి విద్య పూర్తి చేసుకున్న వెంటనే పూలే చదువు మానేసి తన తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడాల్సి వచ్చింది. 12 సంవత్సరాల వయసులోనే వివాహం చేశారు. ఇతని భార్య సావిత్రి పూలే. జోత్యీరావ్ పూలే దంపతులు నివసించిన భవనం నేటికీ పుణేలో నిలిచి ఉంది. బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటారానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులె వరూ ముందుకు రాలేదు. చివరకు జోత్యీరావ్‌పూలే తన భార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు చెప్పించారు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు.

కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులైన గోవింద్ వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పున:ప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు. అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు. దీనబంధు అనే పత్రికను స్థాపించి పురోహితులు చేసే దోపిడీలపై భావజాల ప్రచారాన్ని మరింత ప్రచారం చేశారు. పూలే కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకంగానే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేక పక్షంగా పోరాడిన నవయుగ వైతాళికుడు. నవంబరు 28,1890లో ఆయన మరణించారు.

### ఉప ఎన్నికకు ఏర్పాటు కట్టుదిట్టుడీఎస్పీ అంకినీడు ప్రసాద్

**గుడివాడ :** ఈనెల 9వ తేదీన జరుగనున్న 19వ వార్డు ఉప ఎన్నికకు భారీ సంఖ్యలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ తెలిపారు. స్థానిక ఆంధ్రా నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్‌రూమ్,పరిసరప్రాంతాలను పరిశీలించారు.

తొలుత పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలను టూ టౌన్ ఎస్సై చంటిబాబు సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 19వ వార్డు ఉప ఎన్నిక పోలింగ్ రోజు పట్టణ వ్యాప్తంగా 144 సెక్షన్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం 100 మీటర్ల లోపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవని, ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు తెలిపారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంకు గట్టి భద్రతను ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజలు ముఖ్యంగా రాజకీయ నాయకులు పోలీసు ఆంక్షలకు లోబడి మెలగాలని, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ రోజు 100మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట టూ టౌన్ ఎస్సై శ్రీహరి బాబు పోలీసు కానిస్టేబుల్స్ ఉన్నారు.









# లూర్థ్ధా మాత దేవాలయంలో

### ఏసు సిలువపై పలికిన7మాటల కార్యక్రమం





**రా.వా.ప్రతినిధి,రాయపూడి:** రాయపూడిగ్రామంలోని లూర్ధు దేవాలయంలో తపస్సు కాలంలో 5వ శుక్రవారం రోజున ఉదయం 9.30 గంటలకు ఏసు ప్రభు సిలువ మీద పలికిన 7 మాటలను ధ్యానించారు. దీనిలో భాగంగా యానిమేటర్ జయరాజు ఏసుప్రభుని పలుకులు 4 తెలుపగా, మిగతా మూడింటిని యానిమేటర్ గాబ్రియేల్ వివరించారు. పూజాబలిలో క్రైస్తవ బాధ్యతలను ఫాదర్. పసల ఫ్రాన్సిస్ వివరించారు. సహాయక గురువు ఫాదర్ శౌరి, ఉపదేశి ప్రసాదరావు సహాయ సహకారాలతో కార్యక్రమం క్రమశిక్షణగా జరిగింది. మఠకన్యకలు, సంఘపెద్దలు నందూరి ఆదాం, కంభపాటిశ్రీను, చిలక కోటేశ్వరావు, కంభపాటి బాజి , సంఘస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆ ప్రాంత ప్రజలకు 12 రకాల వంటలతో 'ప్రేమవిందు' జరిగింది. దీనిలో సుమారు 800 మంది పాల్గొన్నారు.















Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18